
2వ పేజీలో...

పన్ను వాటాల చెల్లింపులో

# వివక్ష

## అధిర్ రంజన్ వ్యాఖ్యలను తిప్పి కొట్టిన నిర్మల

న్యూఢిల్లీ, : బీజేపీయేతర రాష్ట్రాలకు రావాల్సిన జీఎస్టీ బకాయిలు, పన్ను వాటాలను చెల్లించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి చేసిన ఆరోపణలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. లోక్‌సభలో సోమవారం ఆమె మాట్లాడుతూ అధిర్ రంజన్ ఆరోపణలు రాజకీయ కోణంలో ఉన్నాయని తప్పుపట్టారు.రాష్ట్రానికో రకంగా తన ఇష్టానుసారంగా నిబంధనలను మార్చే హక్కు తనకు లేదని, ఇది తమ పార్టీ రాజకీయాలకూ విరుద్ధమని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.



నేడు 'ఇండియా ఎనర్జీ వీక్'ను

# ప్రారంభించనున్న మోడీ

న్యూఢిల్లీ, : ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం గోవాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా.. 'ఇండియా ఎనర్జీ వీక్ 2024'ను ప్రారంభించనున్నారు. అంతేకాకుండా.. రూ. 1,350 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. దాంతో పాటు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌ను జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం డెవలప్‌డ్ ఇండియా, డెవలప్‌డ్ గోవా 2047 కార్యక్రమంలో మోడీ ప్రసంగించనున్నారు. ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసిన వివరాల ప్రకారం దక్షిణ గోవాలోని బేతుల్ గ్రామంలో ఉదయం 10.30 గంటలకు సీ సర్వైవల్ సెంటర్‌ను ప్రధాని ప్రారంభించి, ఇండియా ఎనర్జీ వీక్‌ను ప్రారంభిస్తారని పేర్కొంది. ఎనర్జీ వీక్ అనేది భారతదేశం యొక్క అతిపెద్ద ఏకైక ఓమ్నిచానెల్ ఎనర్జీ ఎగ్జిబిషన్. దీని ప్రారంభోత్సవానికి వివిధ దేశాల నుండి దాదాపు 17 మంది ఇంధన మంత్రులు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో 900 మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటారు. ఇది కెనడా, జర్మనీ, నెదర్లాండ్స్, రష్యా, బ్రిటన్, అమెరికా అనే ఆరు దేశాల నుండి పెవిలియన్లను కలిగి ఉంటుంది.


2వ పేజీలో...

మోడీ ఛరిష్మాకు

# సవాల్‌గా ఎన్నికలు

## పలు రాష్ట్రాల్లో మళ్లీ విజయంపై వ్యూహాలు

నేడు తెలంగాణ భవన్‌కు

# కెసిఆర్

## కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింతంపై సమీక్ష

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు.




8వ పేజీలో...

పేదల సంక్షేమం లక్ష్యంగా

# జగన్ పాలన

- బడుగు,బలహీరవర్గాల అభ్యున్నతికి కృషి
- సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాలకు లబ్ది
- పేదరికం 11.25 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది
- విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు
- అమ్మఒడి ద్వారా 83 వేల మంది విద్యార్థులకు మేలు
- నాడునేడుతో ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం


2వ పేజీలో...

# అసెంబ్లీలో ఇక జలయుద్ధం

## సిద్ధం అవుతున్న అధికార విపక్షాలు కాంగ్రెస్ సవాళ్లపై ఘాటుగానే స్పందించిన బిఆర్ఎస్ తగు విధంగా సమాధానం ఇస్తామన్న హరీష్

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: తెలంగాణలో రాజకీయాలు క్రమంగా వెక్కనున్నాయి. అధికార, విపక్షాల మధ్య జల జగడం రాజుకునే అవకాశం ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జలయుద్ధం జరిగేలా ఉంది. సిఎం రేంవత్ రెడ్డి జలదోపిడీపై సవాళ్లు విసిరారు. చర్చకు సిద్ధం అని ప్రకటించారు. ఇందుకుమాజీమంత్రి హరీష్‌రావు కూడా సై అన్నారు. అసెంబ్లీలో కడిగి పారేస్తామని హెచ్చరించారు. మొత్తం మీద ఈ అంశం రానున్న అసెంబ్లీ లో వాడీవేడీ చర్చలకు, వాగ్వాదాలకు దారితీసే అవకాశం ఉంది. ఈ క్రమంలో కృష్ణా జలాలపై సై అంటే సై అంటున్నాయి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు. ప్రాజెక్టుల అప్పగింత, నీళ్ల కేటాయింపులపై అసెంబ్లీ వేదికగా బిగ్ ఫైట్‌కు సిద్ధం అయ్యాయి. ఈ రకంగా వచ్చే అసెం బ్లీ వేదికగా తెలంగాణలో మరోసారి జలయుద్దానికి సిద్ధం అయ్యాయి అధికార, విపక్షాలు. కృష్ణా జలాలపై కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య వార్ ఆఫ్ వర్డ్స్ జరిగాయి. కేంద్రంతో లాలూ చీ పడి ప్రాజెక్టులు అప్పగించారని బీఆర్ఎస్ విమర్శిస్తే.. అందుకు బీజం వేసిందే మీరంటూ.. స్వయంగా సీఎం రేవంతే కౌంటర్ ఇచ్చారు. 60 ఏళ్లలో జరగని అన్యాయం.. తెలంగాణకు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. కేసీఆర్ హయాంలోనే.. ఏపీలో కొత్త ప్రాజెక్టులు వచ్చాయన్నారు సీఎం రేవంత్. పోతిరెడ్డిపాడు, మచ్చుమర్రి..


2వ పేజీలో...

ఉద్యోగుల సమస్యలపై లోపించిన

# చిత్తశుద్ధి

## అన్ని వర్గాల ఉద్యోగులతోనూ జగన్ కయ్యం

అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: మొన్నటి వరకు అమరావతి రైతుల సమస్యలు..వారి ఆందోళనలు.. తరవాత అంతకుమించి అన్న రీతిలో ఇప్పుడు ఉద్యోగుల ఆందోళనలు ఎపిని కుదిపేస్తున్నాయి. దీనికంతటి కీ టిడిపి కారణమని వైసిపి తప్పించుకోవడంఅలవాటుచేసుకుంది. టిడిపి రెచ్చగొడితేనే ఆందోళన చేస్తున్నారని అమరావతి రైతులను నిందించారు. ఇప్పుడు ఉద్యోగుల విషయంలోనూ అదే చేస్తున్నారు. అలాగని వారు ఊరుకోవడం లేదు. ఆందోళన చేసి..బలప్రదర్శనచేసి ఏం చేస్తారని ఎదురుదాడి చేస్తున్నారు. నిజానికి ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. వివిధ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారిని ఉద్యోగులు వేధించడం పరిపాటే.


2వ పేజీలో...

మాకో టిక్కెట్ కావాలి

గాంధీభవన్‌కు

# నేతల క్యూ

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికలకూ సమాయత్తం అవుతోంది. ఇప్పటికే ఇన్‌చార్జీలను నియమించి క్షేత్రస్థాయిలో పార్టీ బలా బలాలను అంచనా వేస్తోంది. క్యాడర్‌ను సమాయత్తం చేస్తోంది. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి రెండు రోజుల క్రితం లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల్లో దరఖాస్తుల విధానం విజయవంతం కావడంతో లోక్‌సభ ఎన్నికల కోసం కూడా అదే విధానం అవలంబిస్తున్నారు.

# రిజిస్ట్రేషన్లలో టిఎస్ బదులు టిజి

## - మార్గదర్శకాలు రూపొందిస్తున్న రవాణాశాఖ
## - పాత నంబర్లు యధావిధిగా ఉంటామంటున్న అధికారులు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: తెలంగాణ మంత్రిమండలి సమావేశంలో తెలంగాణకు సంబంధిచి వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లలో రాష్ట్రం పేరును టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయించచింది. దీంతో వాహనాల నంబర్ ప్లేట్లపై ఇక నుంచి టీఎస్‌కు బదులుగా టీజీ ఉండనుంది. ఈ మేరకు రవాణా శాఖ గైడ్‌లైన్స్ కూడా సిద్ధం చేస్తోంది.


2వ పేజీలో...

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు కవిత లేఖ

# బిసి సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించాలి



మంథని యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి చేసే దిశగా పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రతి విద్యార్థికి కోర్సు ముగిసిన వెంటనే ఉపాధి లభించే విధంగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాలిటెక్నిక్ కళాశాలలో మూడు కోట్లతో నిర్మించిన బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గతంలో వైయస్సార్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంత విద్యార్థులకు సైతం మంచి విద్య అవకాశాలు అందించాలని కాటారం మండలంలో ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, పది సంవత్సరాల తర్వాత మరో మారు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. 3 కోట్లతో నూతనంగా నిర్మించిన ఎస్సీ బాలుర వసతి గృహం లో కోంత భాగం ప్రత్యేకంగా బాలికలకు కేటాయించాలని త్వరలో బాలికలకు సైతం ప్రత్యేకంగా మంచి ఉద్యోగం లభించాలంటే నైపుణ్యంతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఆంగ్ల పరిజ్ఞానం చాలా అవసరమని వీటిపై సైతం విద్యార్థులకు శిక్షణ అందించే విధంగా పాలిటెక్నిక్ కళాశాలలో చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కాటారం ఐటిఐ కళాశాలను అభివృద్ధి చేసేందుకు క్యాబినెట్ 4 కోట్లు నిధులు మంజూరు చేసిందని, అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాల సైతం అభివృద్ధి చేసే దిశగా త్వరలో నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. కళాశాలలో ని లెక్చరర్లకు 317 జీ . ఓ. సమస్యలు ఉన్నాయని వాటిని సైతం ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని, విద్యార్థులు అందుబాటులో ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం కాటారాం మండలం కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 16 లక్షల రూపాయల ఎన్.హెచ్.ఎం. నిధుల తో నిర్మించిన బర్త్ వేటింగ్ రూమ్ ను, 20 లక్షల రూపాయల సి.ఎస్.అర్ నిధులతో నిర్మించిన మెడికల్ ఆఫీసర్ క్వార్టర్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎం.పింపి. సమ్మయ్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, జెడ్ పి.టి.సి.లు , ఎం.పి.పి. లు , సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామాలలో ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగుతుందని అన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల విధి నిర్వహణ బాధ్యతలు అభినందనీయమని నూతనంగా వచ్చిన ప్రత్యేక అధికారులకు శ్రీజ, ప్రత్యేక అధికారులు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య , డి ఎం హెచ్ ఓ అప్పయ్య, జెడ్పి సీఈవో ప్రసూన రాణి, ఎస్సీ డెవలప్మెంట్ ఈడితుల రవి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి , ఎంపిడిఓ లు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఛరిష్మాకు సవాల్‌గా ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి...**

న్యూఢిల్లీ, : రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ఒక రాజకీయ పార్టీగా బిజెపి భవిష్యత్‌కు కీలకం కానున్నాయి. అంతేగగాకుండా మోడీ ఛరిష్మాకు కూడా పరీక్ష అవుతుంది. భవిష్యత్ రాజకీయ మార్పులకు కారణభూతం కానుంది. అందుకే ఈ ఎన్నికలను బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడుతోంది. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న ఇప్పటికన్నా ఎక్కువ సీట్లు తెచ్చుకోవడం ఆ పార్టీకి అత్యవసరం. ముఖ్యంగా దేశంలోకెల్లా జనాభాలో, నియోజకవర్గాలలో పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ ఫలితాలు నిర్ణయాత్మకం కానున్నాయి. ఎటువంటి ప్రతికూల ఫలితాలు వెలువడినా ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజాదరణ తగ్గిపోతుందనే సంకేతం వెలువడటం ఖాయం. 24 లోక్‌సభ ఎన్నికలపై అధికార, విపక్షాలు పట్టుదలగా పోరాడే అవకాశం ఉంది. మోడీ పాలనపై ఈ ఎన్నికలు ప్రభావం చూపే అవకాశం ఉంది.

రాష్ట్రాల్లో బిజెపిలో అంతర్గతంగా కుమ్ములాటలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. వాటి ఫలితంగా పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా జాతీయ స్థాయిలో బిజెపికి ఇక దెబ్బపడనుంది. ఇండియా కూటమిలో లుకలుకలతో మరింతగా కాంగ్రెస్ దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ ఎన్నికలు కీలకం కావడంతోనే గత ఆరు నెలలుగా ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం వ్యూహంతోనే ఆయా రాష్ట్రాల్లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో పర్యటనలు చేస్తున్నారు. రాజకీయంగా ఈ ఎన్నికలు మరో రెండు అంశాలపై ప్రభావితం చేయనున్నాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మినహా బిజెపికి ప్రజాకర్షణ గల బలమైన నాయకులు మరే రాష్ట్రంలో లేరు. సొంత బలంపై తమ అభ్యర్థులను గెలిపించుకోవడం బిజెపికి చాలా కీలకం కానున్నది. అప్పట్లో మిత్రపక్షంగా ఉన్న శివసేన ఇప్పుడు ప్రత్యర్థి శిబిరంలో ఉంది. చీలిపోయింది కూడా. దీంతో మహారాష్ట్రలో అధికారంలో ఉన్నా...అక్కడ ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది చర్చగా ఉంది. మరో పెద్ద రాష్ట్రమైన తమిళనాడులో మిత్రపక్షం అన్నాడిఎంకె అధికారాన్ని కోల్పోయి, డిఎంకె మంచి ఆధిక్యతతో ఉంది. చివరకు కేంద్రంలో ఎవ్వరు అధికారంలో ఉంటే వారికి మద్దతు ఇస్తూ వస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సహితం ఇప్పుడు స్వతంత్ర వైఖరి అవలంబించించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గోవాలో మనోహర్ పారికర్ మరణం తర్వాత బిజెపికి బలమైన నాయకత్వం లేకుండా పోయింది. పంజాబ్‌లో ఎప్పుడూ బిజెపి బలమైన రాజకీయ పక్షం కాదు. సుదీర్ఘ కాలం అకాలీదళ్ తో పొత్తు ఉండడంతో పట్టణ ప్రాంతాలలో కొన్ని సీట్లు గెల్చుకొంటూ వస్తున్నది. ముఖ్యంగా ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా, పంజాబ్ లలో కాంగ్రెస్ ఏమాత్రం కోలుకున్నా జాతీయ స్థాయిలో బిజెపి వ్యతిరేక కూటమికి నాయకత్వం వహించే అవకాశం కలిగిస్తుంది. తద్వారా బిజెపికి పెద్ద సవాల్ విసరగల సామర్థ్యాన్ని ఆ పార్టీ పెంచుకొనే అవకాశం ఉంది.

# రిజిస్ట్రేషన్లలో టిఎస్ బదులు టిజి

**మొదటిపేజీ తరువాయి...**

మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. వానదారులపై భారం పడకుండా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు కొత్తగా 10 వేల నూతన వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే ఇకపై కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు. దీంతో ప్రస్తుతం టీఎస్‌గా ఉన్న నెంబర్ ప్లేట్లు కొనసాగనున్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి. అయితే ఇప్పటికే ఉన్న నెంబర్లు ప్లేట్లు అన్నీ [redacted] వాహనాల నెంబర్లను మార్చు కోవాల్సిన అవసరం లేదు. అవి యధావిధిగా కొనసాగుతాయి. కొత్తగా వచ్చిన వాహనాలకు మాత్రమే టీజీ కేటాయిస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇదే పద్ధతి కొనసాగింది. అప్పటి వరకు ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లు యధావిధిగా కొనసాగాయి. ఇప్పుడు కూడా అంతే అంటున్నారు కొందరు అధికారులు. ప్రభుత్వం జీవో వచ్చిన తర్వాత నుంచి రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే టీజీ ఉంటుంది. అలా కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టీఎస్ పేరుతో ఉన్న వాహనాల నెంబర్లు ప్లేట్లు మార్చాలి పెద్ద తలనొప్పిగా మారుతుందని.. కొన్ని లక్షల వాహనాలు ఉంటాయని.. అవన్నీ మార్చాలంటే కష్టం అంటున్నారు. ప్రస్తుతానికి అయితే టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవాల్సిన అవసరం లేదనేది కొందరు అధికారుల మాట.. బయట ప్రచారం జరుగుతున్నట్లు టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీ మార్చుకోవాల్సిన అవసరం లేదు.. మార్చుకోవాల్సిన అవసరం ఏదైనా ఉంది అంటే.. అప్పుడు అధికారికంగా ప్రకటిస్తారని.. అప్పటి వరకు వాహనదారులు ఎవరూ తమ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవద్దని సూచిస్తున్నారు అధికారులు.

# నేడు తెలంగాణ భవన్‌కు కెసిఆర్

**మొదటిపేజీ తరువాయి...**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా కేసీఆర్ తెలంగాణ భవన్‌కు వస్తున్నారు. ఉదయం 11 గంటలకు కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న ఉమ్మడి జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత సమావేశం కానున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. కృష్ణా బేసిన్‌లో ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు, క్యాబినెట్‌లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ నేతలు చర్చ జరుపనున్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాల తర్వాత నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు సంబంధించి రేపటి సమావేశంలో గులాబీ నేతలు చర్చించనున్నారు.

# ఎంపీగా పోటీ చేసేందుకు నేను రెడీ

## ఆరోగ్య శాఖ మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాస్

ఖమ్మం హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: ఆరోగ్య శాఖ మాజీ డైరెక్టర్ తన మనసులోని మాట వెల్లడించారు. ఇంతకాలం నర్మగర్భంగా వ్యవహరించిన ఆయన తన పయనమిక రాజకీయాల్లోనే అంటూ కుండబద్దలు కొట్టారు. తనకు ప్రజా క్షేత్రంలోనే ఇక తన జీవితం కొనసాగబోతుందని ప్రకటించారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్నూరు కాపు సత్రం 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25 ఏళ్ల తన ఉద్యోగ జీవితానికి రాజీనామా చేస్తున్నానని, ప్రజా జీవితంలోకి రావాలని నిశ్చయించుకున్నానన్నారు. సికింద్రాబాద్, ఖమ్మం లోకసభ స్థానాల నుండి తనకు టికెట్ ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు చేసుకున్నానని కూడా గడల శ్రీనివాస్ ప్రకటించడం గమనార్హం. ప్రజాస్వామ్య వాతావరణం కాంగ్రెస్ పార్టీలోనే ఉందని దరఖాస్తులు తీసుకుని అర్హులైన వారికి టికెట్లు ఇచ్చే సంస్కృతి కొనసాగడమే ఇందుకు నిదర్శనమన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీపై భారీ ఆశలు పెట్టుకున్న గడల శ్రీనివాస రావు కేసీఆర్‌ను ఆకాశానికి ఎత్తుకున్నారు. ఆయనకు పాదాభివందనం చేసిన విషయంలో కూడా ఘాటుగానే స్పందించిన ఆయన వంద సార్లు అయినా మొక్కుతా అంటూ బాహాటంగానే ప్రకటించారు. అప్పుడు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించిన ఆయనకు బీఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించలేదు. ఎన్నికల తరువాత ప్రభుత్వం మారగానే ఆయనకు స్థాన చలనం కల్పించిన సంగతి తెలిసిందే. ఇన్ని రోజులు సైలెంట్ గా ఉన్న గడల శ్రీనివాస రావు ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా వేములవాడ మున్నూరు కాపు సత్రం వార్షికోత్సవంలో కాంగ్రెస్ పార్టీని మెచ్చుకుంటూ వ్యాఖ్యలు చేశారు.

# అసెంబ్లీలో ఇక జలయుద్ధం

**మొదటిపేజీ తరువాయి...**

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటివి కడుతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కృష్ణా నీళ్లు శ్రీశైలం చేరకముందే.. తోడుకుపోయేలా ఏపీ సీఎం జగన్ ఎత్తులు వేస్తే.. ఇంటికి పిలిచి పంచభక్ష పరమాన్నాలతో భోజనాలు పెట్టారన్నారు రేవంత్. కేసీఆర్ ఇంట్లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జీవో తయారైందని ఆరోపించారు. ప్రాజెక్టుల అప్పగింతకు, 299 టీఎంసీల వాటాకు కేసీఆర్ అంగీకరించారని.. వీటిపై అసెంబ్లీ వేదికగా చర్చిద్దామని సవాల్ విసిరారు. రేవంత్ సవాల్‌కు స్పందించిన హరీష్‌రావు.. అసెంబ్లీలో దిమ్మతిరిగే సమాధానం ఇస్తామన్నారు. చర్చకు తాము సిద్ధమని.. కాంగ్రెస్ బండారం అసెంబ్లీలోనే బయట పెడతామన్నారు హరీష్. మామ అల్లుళ్లు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని కేసీఆర్, హరీష్‌రావుపై రేవంత్ విమర్శలు చేస్తే.. తెలంగాణకు అన్యాయం చేసే బిల్లు పెట్టిందే.. మీ మామ అంటూ హరీష్ కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ముందు కృష్ణా జలాల వివాదం తెలంగాణలోని అధికార-విపక్షాల అస్త్రంగా మారింది. తప్పు మీదంటే మీదని ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. అసెంబ్లీలోనే తేల్చుకుందాం అంటూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సవాళ్లు చేసుకున్నాయి. ఈ నెల 8 నుంచి జరిగే బ్జడెట్ సమావేశాల్లో.. కృష్ణా నీళ్లపై హాట్ హాట్ డిస్కషన్ జరిగే అవకాశం ఉంది.మరోవైపు కృష్ణా ప్రాజెక్టుల వివాదం, సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కృష్ణా నదీ జలాలపై రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిని కేసీఆర్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు తప్పుబట్టారు. అలాగే తెలంగాణ కేబినెట్ తీసుకున్న పలు నిర్ణయాలను ఖండించారు.

# ఉద్యోగుల సమస్యలపై లోపించిన చిత్తశుద్ధి

**మొదటిపేజీ తరువాయి...**

ఈ కారణంగా వారిపై ప్రజల్లో సదభిప్రాయం ఉండదు. అంతమాత్రాన వారికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టవచ్చు అనుకుంటే పొరపాటే కాగలదు. వారు కూడా ప్రజల్లో భాగమే అని అంటూనే వారి సమస్యలపై సమగ్రచర్చకు అవకాశం ఇవ్వండ లేదు. ఉద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఆ తర్వాత తగిన మూల్యం చెల్లించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి.చంద్రబాబు, ఉద్యోగులను మంచి చేసుకోవడం కోసం అవసరానికి మించి మెతకవైఖరి ప్రదర్శించారు. అయినా 2019 ఎన్నికల్లో ఉద్యోగుల్లో అత్యధికులు ఆయనకు వ్యతిరేకంగా పనిచేశారు. అయితే ఇందుకు జగగన్ పూర్తి భిన్నం ఆయన కటువుగా ఉండడానికి,ఫ్యూడలిస్టుగా ఉండడానికి ఇష్టపడతారు. ధిక్కార స్వరాన్ని జగన్ సహించరు. అందుకే ఉద్యోగుల విషయంలో కొంత కఠినంగా ఉండాల్సిందేనని జగన్‌రెడ్డి భావిస్తున్నట్టు ఉన్నారు. ఉద్యోగులకు ఎంత చేసినా సంతృప్తి చెందరని గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని తగ్గాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పట్టుదలగా ఉన్నట్టు అనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వివిధ వర్గాలను భయపెట్టి పాలించడానికి అలవాటుపడిన జగన్‌రెడ్డి ఉద్యోగుల విషయంలో కూడా అదే ఆలోచన చేస్తున్నట్టున్నారు. మంత్రులు, సలహాదారులు కూడా కొంచెం బెదిరింపు ధోరణినే అవలంబిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉద్యోగులు మొండిగా వ్యవహరించడం ఏమిటని ప్రభుత్వం మండిపడుతోంది. అంగన్‌వాడీలు సహా ఎవరు సమ్మె చేసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ఉద్యోగులు కూడా తెగేదాకా లాగకుండా సంయమనం పాటించడం మేలు.

# బిసి సంక్షేమానికి 20వేల కోట్లు కేటాయించాలి

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: బీసీ సంక్షేమం కోసం 2024-25 బడ్జెట్లో రూ.20 వేల కోట్లు కేటాయించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమాకుఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం మంత్రికి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చేర్చిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, బీసీ సంక్షేమానికి రానున్న ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, ఎంబీసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని ప్రస్తావించారు. అలాగే, ప్రతి జిల్లా కేంద్రంలో రూ.50 కోట్ల వ్యయంతో ప్రొఫెసర్ జయశంకర్ బీసీ ఐక్యత భవనాలను నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బీసీల సంక్షేమం కోసం ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించాలని కోరారు. ఈ నిధుల కేటాయింపు ద్వారా కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చినట్లవుతుందని, బీసీలు మరింత అభివృద్ధి చెందడానికి ఈ నిధులు దోహదపడుతాయని అభిప్రాయపడ్డారు. బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేయాలని, అందుకు బీసీలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని స్పష్టం చేశారు.

# మాకో టిక్కెట్ కావాలి

**మొదటిపేజీ తరువాయి...**

ఈ క్రమంలో పోటీ చేయాలనుకునేవారు రూ.50 వేలు చెల్లించి దరఖాస్తు అందించాలని సూచించారు.కాంగ్రెస్ లోక్‌సభ టికెట్ల కోసం తీసుకుంటున్న దరఖాస్తులకు భారీగా స్పందన వస్తోంది. నేతలు క్యూ కడుతున్నారు. ఇందులో ఇద్దరు తెలుగు సినీ నిర్మాతలు కూడా ఉండడం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. నిర్మాత, నటుడు అయిన బండ్ల గణేశ్ మల్కాజ్‌గిరి స్థానం నుంచి పోటీ చేసేందుకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నాడు. మరో నిర్మాత దిల్ రాజు కూడా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన నిజామాబాద్ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. నిర్మాతల మండలి ఎన్నికల సమయంలోనే ఆయన హింట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో తన అదృష్టం పరీక్షించుకోవాలని చూస్తున్నారు.నిజామాబాద్ జిల్లా దిల్‌రాజు సొంత జిల్లా. అక్కడి నుంచే పోటీకి దిగే అవకాశం ఉంది. అందుకే ఆయన మాపల్లె చారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్వగ్రామం నర్సింగ్‌పల్లితోపాటు నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడి నుంచి మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కూడా టికెట్ ఆశిస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత కూడా దరఖాస్తు చేసుకుంది ప్రస్తుత వస్తున్న దరఖాస్తుల సరళిని పరిశీలిస్తే ఖమ్మం స్థానానికి ఎక్కువ పోటీ కనిపిస్తోంది. అగ్రనేతలు ఇక్కడి నుంచి పోటీకి యత్నిస్తున్నారు. మాజీ ఎంపీ రేణుకాచౌదరి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీ వీ. హనుమంత రావు, రాజేంద్రప్రసాద్ ఖమ్మం టికెట్ ఆశిస్తున్నారు. ఇక్కడ నుంచి సోనియా గాంధీ పోటీ చేస్తారన్న ప్రచారం కూడా జరుగుతోంది.

జిల్లా... ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. కాకలు తీరిన రాజకీయ ఉద్దండులతో రాష్ట్ర రాజకీయాలపై బలమైన ప్రభావం చూపేవారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో జిల్లాలో పార్టీ ఓ వెలుగు వెలిగింది. రాష్ట్ర విభజన పాపం మూటగట్టుకున్న కాంగ్రెస్.... అనంతరం ఆంధ్ర ప్రదేశ్ లో అడ్రస్ లేకుండా పోయింది. ఏపీ కాంగ్రెస్ ఇక బతకడం కష్టమేనన్నారు.కానీ దశాబ్దాలపాటు తిరుగు లేని రాజకీయం చేసిన కాంగ్రెస్ కు గ్రామస్థాయి నుంచి బలమైన కేడర్ ఉంది. కానీ వారికి మార్గనిర్దేశం చేసే నాయకుడే లేకపోవడం తో నిస్తేజంగా ఉన్న వారందరికీ షర్మిల రాక నూతనోత్సాహం వచ్చింది. రాజశేఖర్ రెడ్డి బిడ్డగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన షర్మిల పీసీసీ బాధ్యతలు తీసుకున్న వెంటనే రాష్ట్రవ్యాప్తంగా పర్యటనకు శ్రీకారం చుట్టింది. పాతతరం నాయకులను కలుస్తూ... పార్టీలోకి ఆహ్వానిస్తోంది. తన తండ్రితో సన్నిహితంగా మెలిగిన వాళ్లను కలిసి తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతోంది.రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతం గా పర్యటించిన షర్మిలఅనంతపురం జిల్లాలోనూ అడుగుపెట్టింది. రాజన్న బిడ్డ రాకతో కాంగ్రెస్ నాయకుల్లో ఎక్కడ లేని ఉత్సాహం వచ్చింది. పెద్దఎత్తున ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఆ ఊపు కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. కీలకమైన నేతలు తిరిగి రెగ్యూలర్ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడంతోపాటు...కొత్తగా పార్టీలో చేరే వారితో కాంగ్రెస్ ఫుల్ జోష్ మీదు ఉంది. రానున్న ఎన్నికల్లో తప్పకుండా ప్రధాన పార్టీలకు దీటుగా సమాధానం వారు...సీఎం జగన్ పై గుర్రుగా ఉన్నా తెలుగుదేశంలోకి వెళ్లలేని వారికి కాంగ్రెస్ మంచి ప్రత్యామ్నాయ వేదిక.అలాంటి అసంతృప్తి నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ నేతలతో టచ్ లోకి వచ్చారు. అనంత పురం జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడానికి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వైసిపి అధిష్టానం నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు లేవని ఇప్పటికే స్పష్టం చేసింది. వీరిలో సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి ఉన్నారు. ముఖ్యంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైసీపీలో టికెట్ కేటాయించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై వైసీపీకి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ప్రస్తుతం కాపు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలుస్తున్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీ పోటీ చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి సైతం హస్తం గూటికి చేరనున్నట్లు తెలుస్తోంది. అదే బాటలో సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సైతం షర్మిలకు ఆపన్న హస్తం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. మారిన రాజకీయ పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా షర్మిలకు కలిసొచ్చేలా ఉన్నాయి. వైసీపీ, తెలుగుదేశం నుంచి టిక్కెట్లు రాని నేతలంతా కాంగ్రెస్ కు క్యూ కట్టే అవకాశం ఉంది.



విజయవాడ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కమ్యునిస్టు పార్టీల ఎటువైపు వెళతాయన్న ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఇప్పటి వరకూ అయితే వామపక్ష పార్టీలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒంటరిగానే పోటీ చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నాలుగున్నరేళ్లుగా అధికార వైసీపీ పోరాడిన కామ్రేడ్లతో కలిసేందుకు కూడా ఎవరూ ఇష్టపడటం లేదు. చూస్తుంటే పొరుగు రాష్ట్రమైన తెలంగాణ మాదిరిగానే ఏపీలో కూడా జరుగుతుందనిపిస్తుంది. తెలంగాణలో సీపీఐ కాంగ్రెస్ తో పొత్తు కుదుర్చుకుని ఒక్కసీటును దక్కించుకుని అక్కడ విజయం సాధించింది. సీపీఎం అయితే తాము ఒంటరిగా బరిలోకి దిగుతామని చెప్పి పోటీ చేసి ఎక్కడా గెలవలేదు తెలంగా ణలో సీన్ లాగే... తెలంగాణలో కొంత సీపీఐ బలంగా ఉంటే... ఆంధ్రప్రదేశ్ లో మాత్రం సీపీఎం కాస్త మెరుగ్గా ఉంది. ఇక్కడ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గత నాలుగేళ్ల నుంచి చంద్రబాబుతో కలసి నడిచారు. అంటే టీడీపీతో జత కట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమస్యలపై ఉద్యమించడంలో

తమపై నెగిటివ్ టాక్ నడిచే అవకాశముందని భావిస్తున్నారు. రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ ను ఏపీ ప్రజలు ఇప్పటికీ సొంతం చేసుకోలేక పోతున్నారు. ఈ పరిస్థితుల్లో దానితో జాతీయ స్థాయిలో నడుస్తున్న కమ్యునిస్టులను కలుపుకుంటే తమకు ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తున్నారు. అలా కాకుండా కాంగ్రెస్, కమ్యునిస్టులు కలసి పోటీ చేస్తే వైసీపీ అనుకూల ఓటు చీల్చుకుంటే తమకు లాభమన్న ఆలోచన కూడా టీడీపీ అధినేత చేస్తున్నట్లు సమాచారం. ఎక్కడా కమ్యినిస్టుల ప్రస్తావన లేకుండా చంద్రబాబు జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికే జనసేనకు ఎక్కువ స్థానాలను కేటాయించాల్సి వస్తుండటంతో వారిని కలుపుకుంటే ఎన్ని స్థానలు ఇవ్వాల్సి వస్తుందోనన్న భయమూ ఆయనలో ఉందంటున్నారు. సీపీఐ మాత్రం చంద్రబాబు పిలుపు కోసం వెయిట్ చేస్తుంది. ఆ కూటమితో బీజేపీ జత కట్టకపోతే తాము దూరాలని ప్రయత్నిస్తుంది. అయితే చంద్రబాబు మాత్రం ఒకవేళ సీపీఐ వచ్చినా ఎక్కువ స్థానాలు ఇచ్చే అవకాశం ఉండదు. సీపీఐకి పెద్దగా ఓటు బ్యాంకు లేదని భావించిన టీడీపీ అధినేత రామకృష్ణ తో కొంతగ్యాప్ ఏర్పడినట్లే కనపడుతుంది. సీపీఎం మాత్రం కలిస్తే కాంగ్రెస్ లేకుంటే ఒంటరిగానే పోటీ చేస్తామని చెబుతూ ఆ పార్టీ కొంత క్లారిటీ ఉంది. ఇప్పుడు క్లారిటీ మిస్ అయి క్రాస్ రోడ్డు లో ఉంది మాత్రం కామ్రేడ్ రామకృష్ణ మాత్రమే.


# గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించిన టిడిపి

## ప్రసంగం అంతా తప్పులతడక అంటూ అరోపణలు
## అబద్దాలు వినలేక బయటకు వచ్చామని వెల్లడె

**అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05:** ఎపిలో గవర్నర్ ప్రసంగాన్ని విపక్ష టిడిపి బహిష్కరించింది. గవర్నర్ ప్రసంగం జరుగుతుండగానే టీడీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అబద్దాలు వినలేకపోతున్నా మంటూ టీడీపీ సభ్యులు సమావేశాల నుంచి బయటకు వచ్చేశారు. ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మొదలైనప్పటి నుంచి పలు అంశాలపై టీడీపీ సభ్యులు అభ్యంతరం తెలుపుతూనే ఉన్నారు. ముందుగా జగనన్న విద్యా దీవెన క్రింద పూర్తి రీయింబర్స్‌మెంట్ ఇచ్చామని గవర్నర్ చెప్పగా.. పూర్తి రీయింబర్స్‌మెంట్ అంతా అబద్ధమంటూ తెలుగుదే శం సభ్యులు నిరసన తెలిపారు. ఏపీ అసెంబ్లీ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలవగానే ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. పసుపు కండువాలు వేసుకుని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి వచ్చారు. బయటకు వచ్చిన అనంతరం టీడీపీ సభ్యులు మీడియాతో మాట్లాడారు. ముందుగా తెలుగుదేశం శాసనసభ పక్ష ఉపనేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగం తప్పుల తడకగా ఉందని అందుకే సభను బాహిష్కరించి బయటకు వచ్చామన్నారు. గోబెల్స్ ప్రచారంతో 36 పేజీల ప్రసంగాన్ని మసిపూసి మారేడుకాయ చేశారని.. ప్రభుత్వ అబద్దాలు చదవటానికి గవర్నర్ కూడా చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ఐదేళ్ల ప్రభుత్వ వైఫల్యాలకు గవర్నర్ ప్రసంగం అద్దం పడుతోందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. తెలుగుదేశం శాసనసభ పక్ష ఉపనేత నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. జగన్ పాదయాత్రలో చెప్పిన అబద్దాలు లాంటివే అసెంబ్లీలో గవర్నర్ చేతా పలికించారన్నారు. అబద్దాలను కూడా నిస్సిగ్గుగా చెప్పటం జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజల్ని మోసగించటానికి గవర్నర్‌ను కూడా వాడుకోవడం దుర్మార్గమన్నారు. నచ్చిన సమయానికి అసెంబ్లీ నడుపాతం అన్నట్లు 15 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభించారన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఏసీని కూడా బాహిష్కరించామని రామానాయుడు తెలిపారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యాన్ని నవ్వులపాలు చేసేలా గవర్నర్ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి తయారు చేయించారని విమర్శించారు. నాడు - నేడు పులివెందులలో అమలైనట్లు ముఖ్యమంత్రి చూపించగలరా? అని సవాల్ చేస్తున్నానన్నారు. కరవు మండలాల ప్రకటన అవమానంగా భావించి సొంత ప్రాంతానికి ద్రోహం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డని భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గవర్నర్ వ్యవస్థను కూడా దుర్వినియోగం చేశారన్నారు. గవర్నర్‌తో ముఖ్యమంత్రి భయంకరమైన అబద్దాలు చెప్పించారని ఆయన మండిపడ్డారు.

# ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ఉదయ్ కుమార్**





నాగర్ కర్నూల్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: జిల్లాలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేటి నుంచి ఈనెల 14వ తేదీ వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకప్ ను అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సూచించారు.సోమవారం ఉదయం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రారంభమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... భారత ఎన్నికల కమిషన్ నియమించిన నోడల్ అధికారి( అదనపు కలెక్టర్ రెవిన్యూ) కే సీతారామారావు పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని వివిధ పార్టీల నాయకుల సమక్షాన చేపడుతున్న ఈవీఎం తనిఖీ కార్యక్రమల వివరాలను అదనపు కలెక్టర్ తో తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. భద్రత, తదితర అంశాల ఏర్పాటుపై సూచనలు చేశారు.కేవలం ఈవీఎంల తనిఖీల విధుల కోసం నిర్వహించిన అధికారులను మాత్రమే, అది కూడా ప్రత్యేక పాసులు జారీ చేసిన వారిని మాత్రమే లోపలికి అనుమతించేలా చర్యలు చేపట్టాలని, ఏ ఒక్కరి సెల్ఫోన్లను అనుమతించొద్దని కలెక్టర్ భద్రత సిబ్బందిని ఆదేశించారు.నాగర్ కర్నూలు జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించిన 1300 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలను రానున్న పది రోజుల్లో బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్ ల పూర్తిస్థాయి పనితీరు తనిఖీలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈవీఎంల పనితీరు, మాక్ పోలింగ్ తదితర అంశాల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద భద్రపరిచిన వివి ప్యాట్ల గోదామును కలెక్టర్ తనిఖీ చేసి రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఈవీఎంల ప్రత్యేక ఇంజనీర్ అధికారులు అమోద్ కుమార్, జావిద్ అత్తర్, అనీష్ యాదవ్, ఆర్ శీను వారి బృందం, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు జాకిర్ అలీ, కార్తీక్ కుమార్, డీటీలు రఘు, బాలరాజ్, ఈడియం నరేష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ అర్షద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాలకృష్ణ, కురుమయ్య, హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ తెరపైకి దక్షిణ దేశం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. సామాన్యులకు ఊరటనిచ్చే అంశం బడ్జెట్‌లో లేదని విమర్శించారు. అయితే, కర్ణాటక కాంగ్రెస్ నేత, లోక్‌సభ ఎంపీ డీకే సురేశ్ దక్షిణ భారతాన్ని ప్రత్యేక దేశంగా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేశ్ పార్లమెంటు వేదికగా చేసి ప్రకటన దేశవ్యాప్తంగా పెద్ద దుమారమే రేగుతోంది.మధ్యంతర బడ్జెట్‌పై బెంగళూరుకు చెందిన కాంగ్రెస్ ఎంపీ డీకే సురేష్ మాట్లాడుతూ.. ఇది ఎన్నికల బడ్జెట్ అని అన్నారు. పథకాలకు కొన్ని సంస్కృత పేర్లు, హిందీ పేర్లు ప్రవేశపెట్టారన్నారు. కేంద్రం దక్షిణ భారత రాష్ట్రాలకు జీఎస్టీ, ప్రత్యక్ష పన్నుల్లో వాటా ఇవ్వడం లేదని ఆరోపించారు. దక్షిణ భారత రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, దక్షిణాది రాష్ట్రాల నుంచి వసూలు చేసిన సొమ్మును ఉత్తర భారత రాష్ట్రాలకు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రత్యేక దేశం కోసం డిమాండ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు డీకే సురేశ్. కేంద్రం రాష్ట్రాల నుంచి రూ.4 లక్షల కోట్లకు పైగా వసూలు చేస్తోందని, దానికి ప్రతిఫలంగా అందుతున్నదీ స్వల్పం అన్నారు. దీన్ని సరిదిద్దుకోకుంటే దక్షిణాది రాష్ట్రాలన్నీ ప్రత్యేక దేశాన్ని డిమాండ్ చేస్తూ గళం విప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.ఎంపీ డీకే సురేశ్ చేసిన ప్రత్యేక దేశం వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఖండించారు. 'దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా మాట్లాడే వారెవరైనా.. ఏ పార్టీకి చెందిన వారైనా సరే.. సహించేదీ లేదన్నారు మల్లికార్జున్ ఖర్గే. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మనం ఒక్కటేనని, మనం ఒక్కటిగానే ఉ ంటామని స్పష్టం చేశారు. డికె సురేష్ ప్రత్యేక దేశం డిమాండ్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం రాజ్యసభలో ప్రకటన చేశారు.డీకే సురేశ్ వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఎంపీలు తీవ్రస్థాయిలో అభ్యంతరం చెప్పారు. కాంగ్రెస్ నాయకులు క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఆఐ సురేష్ భారత రాజ్యాంగంపై దాడి అని, దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను అవమానించేలా మాట్లాడారని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మండిపడ్డారు. తమ పార్టీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని లోక్‌సభ ఎథిక్స్ కమిటీకి సూచించాలని డిమాండ్ చేశారు జోషి.మరోవైపు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యతో మాటల యుద్ధానికి దిగిన డీకే సురేష్ తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. ఈమేరకు తన ఛీ హ్యాండిల్‌లో సమాధానం ఇచ్చారు. "రాష్ట్రకవి కువెంపు, మన నాద గీతంలో, 'జయ భారత జననీయ తనుజాతే, జయ హే కర్ణాటక మాథే' అని పోస్ట్ చేశారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలు చేస్తోందని ఆరోపిస్తూ, "కాంగ్రెస్ పార్టీకి 'విభజించు ? పాలించు' చరిత్ర ఉందని ఆరోపించారు. దాని ఎంపీ డీకే సురేష్ ఇప్పుడు ఉత్తర ? దక్షిణాదిని విభజించాలని కోరుతూ మళ్లీ ట్రిక్ ప్లే చేస్తున్నారు" అని బిజెపి ఎంపి విమర్శించారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటి కంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో పన్నుల విభజన చాలా ఎక్కువైందని ఆయన అన్నారు. "2009-14 నుండి జఖం-2 సమయంలో కర్ణాటకకు పన్నుల పంపిణీ రూ. 53,396 కోట్లుగా ఉండగా, 2014-19లో నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో రూ.1.35 లక్షల కోట్లు దాటింది" అని సూర్య పేర్కొన్నారు. అటు ఇటీవల ఐదు రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో గెలిచింది. తెలంగాణలో ఆ పార్టీ 8 సీట్లకే పరిమితమైంది. దీనిపై సామాజిక మాధ్యమాలలో వాదోపవాదాలు సాగుతున్నాయి.ఎన్నికల ఫలితాలు వచ్చాకా కొంతమంది వ్యక్తులు, దక్షిణ బారతాల మధ్య విభజన చిచ్చు రగిల్చేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఓ జర్నలిస్టు పోస్టు చేసిన వీడియోను ప్రధాని నరేంద్ర మోదీ కూడా రీపోస్టు చేశారు."ఈ విభజన అజెండా పట్ల జాగ్రత్తగా ఉండాలి. 70 ఏళ్ళ ఈ అలవాటు అంత తొందరగా పోదు" అని ప్రధాని మోదీ రాశారు.దీనికీతోడు డీఎంకే ఎంపీ సెంథిల్ కుమార్ పార్లమెంటులో హిందీ బెల్ట్ రాష్ట్రాలలో బీజేపీ గెలుపుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కానీ, తరువాత తన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పారు.జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన రెండు బిల్లుపై పార్లమెంటులో జరిగిన చర్చలో సెంథిల్ కుమార్ మాట్లాడుతూ " గోమూత్ర రాష్ట్రాలుగా పిలిచే హిందీ బెల్ట్ రాష్ట్రాలలోనే బీజేపీ బలంగా ఉందని ఈ దేశ ప్రజలు నమ్ముతున్నారు. అక్కడ మాత్రమే ఆ పార్టీ గెలవగలదు" అన్నారు.అలాగే "మీరు దక్షిణ భారతంలో అడుగుపెట్టలేరు. మేం తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటకలలో బలంగా ఉన్నాం. అందుకే మీరు వీటిని కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించి మీరు పరోక్షంగా అధికారం చెలాయించినా మేమేమీ ఆశ్చర్యపోము. ఎందుకంటే కలలలో కూడా మీరు దక్షిణాది రాష్ట్రాలలో అధికారంలోకి రాలేరు" అన్నారు.జమ్మూ కశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) చట్టం, జమ్మ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టంపై జరిగిన చర్చ సందర్భంగా సెంథిల్ కుమార్‌పై విధంగా మాట్లాడారు.అయితే అధికార భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ కూడా సెంథిల్ వ్యాఖ్యలను ఖండాంచాయి. డీఎంకే కూడా సెంథిల్ వ్యాఖ్యలకు దూరంగా ఉంది. దీనిపై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె. అన్నామలై స్పందిస్తూ " ఉత్తర భారతం వారిని పానీపూరి అమ్మేవారుగానూ, టాయిలెట్లు కట్టేవారంటూ విమర్శ చేసిన డీఎంకే ఎంపీ 'ఇండి కూటమి'లో భాగస్వామి అయిన ఎంపీ గోమూత్రం గురించి పరిహసిస్తున్నారు" అన్నారు.అయితే సెంథిల్ కుమార్ పార్లమెంటులో తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పారు. కానీ బీజేపీ ఈ వ్యాఖ్యలపై ఇంకా కోపంగానే ఉంది. కేంద్రమంత్రి మీనాక్షి లేఖి ఈ వ్యాఖ్యలు 'సనాతన సంప్రదాయాన్ని, సనాతన వాదులను' అవమానించడమేనన్నారు.

## తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ

**తిరుమల యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05:** తిరుమలలో గడిచిన రెండు రోజులతో పోలిస్తే భక్తుల రద్దీ భారీగా తగ్గుముఖం పట్టింది. శని, ఆదివారాల్లో స్వామి వారిని 70 వేల మందికిపైగా దర్శించు కున్నారు. ఈ రెండు రోజులు స్వామి వారి దర్శనానికి పది నుంచి 12 గంటలు సమయం పట్టగా, భక్తుల రద్దీ తగ్గుముఖం పట్టడంతో సోమవారం నుంచి ఆ సమయం కాస్త తగ్గుముఖం పట్టనుంది. సోమవారం భక్తులు రద్దీ తక్కువగా ఉండడంతో కంపార్ట్‌మెంట్లలోనూ భక్తుల తాకిడి తక్కువగా కనిపించింది. స్వామి వారి దర్శనానికి ఏడు నుంచి ఎనిమిది గంటలు సమయం మాత్రమే పడుతోంది. దేశంలోని అనేక ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివస్తుండడంతో గడిచిన మూడు రోజులుగా కొండపై రద్దీ నెలకొంది. భక్తుల కోసం కొండపై టీటీడీ ఏర్పాట్లు చేసింది. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు నీళ్లతోపాటు పిల్లలకు పాలను సిబ్బంది అందిస్తున్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు గడిచిన మూడు రోజులు నుంచి భారీగా భక్తులు రావడంతో కొండపైన అనేక ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసి కనిపించాయి. శనివారం స్వామి వారిని 69,332 మంది దర్శించుకోగా, భక్తులు అందించిన కానుకలు ద్వారా రూ. 3.22 కోట్లు ఆదాయం సమకూరింది. ఆదివారం స్వామివారిని 70,679 మంది దర్శించుకోగా, కానుకల రూపంలో శ్రీ వారి హుండీకి రూ.4.36 కోట్లు ఆదాయం సమకూరింది. ఆదివారం దర్శించుకున్న భక్తుల్లో 21,717 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. సోమవారం కూడా సుమారు 50 వేల మంది వరకు భక్తులు స్వామి వారిని దర్శించుకునే అవకాశముందని టీటీడీ వర్గాలు చెబుతున్నాయి.



కొండపాక యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో పురాతన ఆలయం, ప్రజల కొంగు బంగారమైన విశిష్ట, మహిమాన్విత సిద్ధ క్షేత్రం స్వయంభూ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవ జాతర సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఉదయము గణపతి పూజ, స్వస్తివాచనముతో అంకురార్పణ కార్యక్రమం చేపట్టారు. అనంతరము ఆరోగ్య ప్రదాత శంభు దేవునికి పంచామృత ఫలరస అభిషేకాలు నిర్వహించారు. దక్షిణాముఖీయై కొలువైయున్న పార్వతీ మాతకు ప్రత్యేక అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. కోట శ్రీనివాసశర్మ, తమ్మలి శంకరయ్య, వ్యాస్ నారాయణ సంయుక్త ఆధ్వర్యంలో వైదిక పిమ్మట గ్రామంలోని ట్రాక్టర్లు ,కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లారి తదితర వాహనదారులు పూజా కార్యక్రమాలు నిర్వహించి శంభు దేవాలయం చుట్టూ ప్రదక్షిణన చేశారు. వందలాది మంది శంభు లింగేశ్వర స్వామి ని దర్శించుకుని పునీతులయ్యారు. మంగళవారం ఉదయం లక్ష్మి గణపతి హోమము, నవగ్రహ రుద్ర మన్య పాశుపత హోమము నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. రాత్రివేళ దిష్టి కుటుంబాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు మంచాల శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్, మంచాల కృష్ణమూర్తి, వడ్లకొండ శ్రీనివాస్, నర్ర రాఘవరెడ్డి, దేశాయిరెడ్డి, పెద్ది నరసయ్య, అమిరిశెట్టి వెంకటేశం, గోనె శ్రీనివాస్, రాజయ్య, స్థానికులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిద్దిపేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ ఆదేశానుసారం పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా హెచ్ కె ఆర్ టోల్ ప్లాజా సిబ్బంది తగిన చర్యలు చేపట్టారు.

కొల్లాపూర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: ఈ యాసంగి సీజన్‌లో వరి సాగుపై రైతుల్లో అయోమయం నెలకొన్నది. కృష్ణానది నీటిని ఎంజీకేఎల్ఐ ద్వారా నాలుగు వారాల కిందట మోటర్లు పంపింగ్ చేసి ఎల్లూరు, సింగవట్నం, జొన్నలబొగుడ, గుడిపల్లిగట్టు రిజర్వాయర్లకు తరలించారు. అయితే, ఆయా రిజర్వాయర్ల పరిధిలో ఉన్న చె రువులు, కుంటలను మొక్కుబడిగా నింపారు. మూడు వా రాలుగా ఎంజీకేఎల్ఐ కాల్వలో నీళ్లు పారడంలేదు. వానకాలంలోనూ కృష్ణానదికి ఎగువ నుంచి వరద రాకపోవడంతో నీటి మట్టం పెరగలేదు. దీంతో రెండు వా రాలుగా ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టులో మోటర్ల పంపింగ్ నిలిచిపోయింది.

ఈ నేపథ్యం లో గతేడాది కంటే ఈ యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గేటట్లు కనిపిస్తున్నది. చె రువులు, కుంట ల్లో నీరు అం తంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నీళ్లు వచ్చే వేసవిలో పశువులకు దాహం తీర్చనున్నదని రైతులు చెబుతున్నారు.

ఉన్న కొద్దిపాటి నీటితో వరి సాగు చేస్తే మూగజీవాలకు దాహం తీర్చడం కూడా కష్టంగా మారుతుందంటున్నారు. గత యా సంగిలో కొల్లాపూర్ డివిజన్‌లోని నాలుగు మండలాల పరిధిలో 30 వేల పైచిలుకు ఎకరాల్లో వరి సాగు కాగా.. ప్రస్తుతం 27 వేల ఎకరాల్లో సాగు చేయనున్నట్లు వ్యవసాయశాఖ అధికారుల అంచనా. అయితే ప్రస్తుతం కొల్లాపూర్ మండలంలో 7 వేల ఎకరాల్లో వరి సాగు కానున్నదని అధికారులు చెబుతున్నారు.

ఎల్లూరు రిజర్వాయర్ కింద 800 ఎకరాలు ఆయకట్టు, సింగవట్నం సిద్ధమవుతున్నారు. మండలంలో అక్కడక్కడా చెరువుల కింద వరి నా ట్లు పెడుతున్నారు. పెంట్లవెల్లి మండలంలో 2 వేలు, కోడేరులో 8 వేలు, పెద్దకొత్తపల్లి మండలంలో 10 వేల ఎకరా ల్లో వరి సాగు కానున్నదని అధికారుల అంచనా. ప్రస్తుతం నీటి లభ్యత లేకపోవడంతో యాసంగి సాగుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఒక పక్క కృష్ణానదిలో నీరు అడుగంటిపోవడం, చెరువులు, కుంటల్లో అంతంత మాత్రంగానే నీరు ఉండడంతో అధికా రుల అంచనాలు తలకిందులు కానున్న ట్లు కనిపిస్తున్నది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే కొల్లాపూర్ డివిజన్ మొత్తంలో ఈ యాసం గిలో 15 వేల ఎకరాల్లోపే వరి సాగు కానున్నది. సుమారు 12 వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గనున్నదని రైతులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా మార్కెట్‌లో బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి.

యాసంగి పంట సీజన్ పూర్తయిన తరువాత బియ్యం ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉన్నది. ముందుగానే నదిలో అడుగంటిన నీరు.. ఈ వానకాలంలో కృష్ణానది కూడా పూర్తి స్థాయిలో నిం డకపోవడం, దిగువన శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా సాగర్‌కు నీరు విడుదల కావడం, అలాగే ఎగువన సంగమేశ్వరం సమీపంలో పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి లిఫ్ట్‌ల నుంచి నదీ జలాలను రాయలసీమకు తరలించుకుపోవడంతో నది అ డుగంటిపోయింది. ఐదారేండ్లలో ఇలాంటి పరిస్థితులు కృ ష్ణానదికి దాపురించలేదు. నదిలో ఇప్పుడున్న నీటి పరిస్థితి వాస్తవంగా మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉండాలి. ఇలాంటి పరిస్థితుల్లో యాసంగిలో వరి సాగుపై రైతులు ఎటూ తేల్చుకోలేకపోతున్నట్లు తెలుస్తున్నది.

# పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే



**రెండు నెలల్లోనే కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత**
**సిఎం రేవంత్ భాష మర్యాదకరంగా లేదు**
**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: కృష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను నెల రోజుల్లో కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ కేఆర్ఎంబీకి అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరిగిన కేఆర్ఎంబీ రెండో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ అంశంపై సోమవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కేఆర్ఎంబీ రెండో మీటింగ్ మినట్స్‌లోనే ఉన్నాయన్నారు. తాము నిలదీశాకే ప్రాజెక్టులపై ఢిల్లీకి లేఖ రాశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణాపై ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించలేదని, కేవలం రెండు నెలల పాలనలోనే రేవంత్ సర్కారు ఆ పని చేసిందని విమర్శించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సర్కారు పెద్దలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాలు కాదు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు.తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి అర్ధ సత్యాలు, అసత్యాలు మితి మీరిన భాష కనిపించాయన్నారు. ఉదయం పద్మ అవార్డుల గ్రహీతల సభలో హుందాగా మాట్లాడాలని చెప్పిన రేవంత్‌రెడ్డి మధ్యాహ్నానికి మాట మార్చారని, నీచమైన భాషతో కేసిఆర్‌ను దూషించారన్నారు. ప్రాజెక్టులు అప్పగించేది లేదని సీఎం అబద్దాలు మాట్లాడుతు న్నారన్నారు. ఇక నుంచి ప్రాజెక్టులపైకి వెళ్లాలంటే సీఆర్పీఎఫ్ అనుమతి తప్పనిసరన్నారు. ప్రాజెక్టుల అప్పగింత వల్ల ఏపీ లాభం జరుగుతుందని పత్రికలో వచ్చినా ఈ ముఖ్యమంత్రి నుంచి ఉలుకు పలుకు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. సీఎం రేవంత్ నీచమైన పద్దతిలో కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. రేవంత్ భాష, ధోరణి చూసి ప్రజలు అసహ్యంచుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఢిల్లీలో కేఆర్ఎంబీ సమావేశం జరిగిందని.. నెల రోజుల్లోపు 15 అవుట్‌లెట్స్‌ను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని మినిట్స్‌లో చెప్పారని హరీష్ రావు అన్నారు. ప్రాజెక్టులు అప్పగించింది నిజం కాకుంటే ఎందుకు ఖండించలేదని హరీష్ ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగించేది లేదంటూ రంకెలేస్తోందన్నారు. అబద్ధాల పునాదుల మీద ప్రభుత్వాలను నడపడం సరికాదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించ లేదన్న హరీష్.. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే రేవంత్ సర్కార్ ప్రాజెక్టులను అప్పగించదన్నారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థాయికి తీసుకువచ్చారని విమర్శలు చేశారు. చేసిన తప్పును కప్పి?పుచ్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదన్న హరీష్ రావు.. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా వ్యవహరించవద్దని సూచించారు. కేఆర్ఎంబీ మీటింగ్‌లో ప్రాజెక్టులు అప్పగించడానికి అంగీకరించారని.. అందుకే వివాదం మొదలైందన్నారు. జనవరి 17న ఢిల్లీలో జరిగిన మీటింగ్‌లో ప్రాజెక్టుల అప్పగింతకు ఆమోదం తెలిపారని అన్నారు. మినిట్స్‌లో అది స్పష్టంగా ఉందని.. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదని విమర్శించారు. తాను 19న ప్రెస్‌మీట్ పెట్టి కడిగిన తర్వాత మేలుకున్నారన్నారు. తాము ఒప్పుకోలేదని లేఖ రాశారని చెప్పారు. ఫిబ్రవరి 1న రెండో కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందని.. ఆ మీటింగులో కూడా ప్రాజెక్టులు ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు మినిట్స్‌లో ఉందన్నారు. అందులో పవర్ హౌజ్‌ల అప్పగింతకు మాత్రమే అభ్యంతరం చెప్పారని.. నీటి ప్రాజెక్టులపై మాత్రం అభ్యంతరం చెప్పలేదని మండిపడ్డారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు రెండు రాష్ట్రాల ఈఎన్సీలు చెప్పారన్నారు. కేసీఆర్ ఉన్నంత వరకు ప్రాజెక్టులు అప్పగించలేదని.. కాంగ్రెస్ వచ్చాకే ప్రాజెక్టులు కేంద్రం చేతిలో పెట్టి అడుక్కునే పరిస్థితి తెచ్చారన్నారు. రేవంత్ రెడ్డి అబద్ధాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపాలని అనుకుంటున్నా రన్నారు. ఇది శాంపిల్ మాత్రమే అని అసెంబ్లీలో పూర్తి వివరాలు చెబుతామన్నారు. పోతిరెడ్డి పాడు నుంచి నీరు తరలిస్తే పదవుల కోసం పెదవులు మూసుకున్నది మేము కాదు. నీ పక్కన ఉన్న ఉత్తమ్ రెడ్డి, కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారు. 610, పులిచింతల, వైఎస్ అన్యాయానికి వ్యతిరేకంగా జూలై 4, 2005న మేము కేబినెట్ నుంచి బయటకు వచ్చాం.. మేము బయటకు వచ్చాక మూడు నెలలకు పోతిరెడ్డి జీఓ వచ్చింది. టీడీపీలో ఉండి రేవంత్ ఆనాడు పెదవులు మూసుకున్నారు. పోతిరెడ్డి పాడుకు వ్యతిరేకంగా పోరాడింది మేము, పీజేఆర్. పోతిరెడ్డిపాడుపై 40 రోజులు అసెంబ్లీనీ స్తంభింపజేసినం మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

# విద్యార్థినుల ఆత్మహత్యపై అనుమానాలు

**మృతదేహాలపై గాయాల మరకలు**
**హాస్టల్ ఎదుట బంజదువుల ఆందోళన**
**వార్డెన్ సహా పలువురి అరెస్ట్**

భువనగిరి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: భువనగిరి జిల్లా కేంద్రంలోని హాస్టల్ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినుల భవ్య (15),వైష్ణవి (15)ల ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతదేహాలపై గాయాలు, పంటిగాట్లు ఉన్నట్లు ఇరువురి బాలికల కుటుంబ సభ్యులు తెలిపారు. బాలికల హాస్టల్ లోకి వచ్చిన కొందరు ఆటో డ్రైవర్లు బాలికలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు తమకు తెలిసిందని వారు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సూసైడ్ నోట్ పైనా వారు అనుమానాలు వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ హాస్టల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా.. పోలీసులు అక్కడకు వెళ్లి ఆందోళనకారులకు సద్దిచెప్పారు. మరోవైపు, ఈ కేసులో వార్డెన్ శైలజతో పాటు వంట మనుషులు, పీఈటీ, ట్యూషన్ టీచర్, ఓ ఆటో డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేసి వారిని విచారిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థినులు హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. హైదరాబాద్ లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) హాస్టల్ లో ఉంటూ పట్టణంలోని రెడ్డివాడ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. రోజూ మాదిరిగానే శనివారం స్కూలుకు వెళ్లిన విద్యార్థినులు సాయంత్రం హాస్టల్ కు వచ్చారు. తర్వాత వసతి గృహంలో నిర్వహించే ట్యూషన్ కు హాజరు కాలేదు. టీచర్ పిలిచినా.. తాము రాత్రి భోజనం చేసి వస్తామని చెప్పి గదిలోనే ఉండిపోయారు. భోజనానికి కూడా రాకపోవడంతో ఓ విద్యార్థిని వారి గది వద్దకు వెళ్లి చూడగా.. ఇద్దరు విద్యార్థినులు రెండు ఫ్యాన్లకు ఉరి వేసుకుని కనిపించారు. ఈ విషయాన్ని సిబ్బందికి తెలియజేయగా.. వారు వెంటనే అంబులెన్సును రప్పించి ఇద్దరినీ జిల్లా కేంద్రా సుపత్రికి తరలించారు. విద్యార్థినులను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. సంఘటనా స్థలంలో ఓ సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. స్నేహితులైన ఇద్దరు బాలికలు తమను వేధింపులకు గురి చేశారంటూ కొందరు 7వ తరగతి విద్యార్థినులు పీఈటీకి ఫిర్యాదు చేశారు. ఆమె వసతి గృహం వా÷-డ్గ÷న్ శైలజకు సమాచారం ఇవ్వగా.. ఆమె ఇద్దరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ విషయాన్ని బాలికల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో తమపై ఫిర్యాదు చేశారనే మనస్తాపంతో, అవమానంగా భావించిన ఇద్దరు బాలికలు ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలంలో పోలీసులకు ఓ సూసైడ్ నోట్ లభ్యమైంది. 'మేము వెళ్లిపోతున్నం దుకు అందరూ మమ్మల్ని క్షమించండి. మేం తప్పు చేయకపోయినా అందరూ మమ్మల్ని మాటలు అంటుంటే వాటిని తీసుకోలేకపోతున్నాం. మమ్మల్ని శైలజ మేడం తప్ప ఎవ్వరూ నమ్మడం లేదు. మా బాధ ఎవరికీ చెప్పుకోలేక ఇలా వెళ్లిపోతున్నాం. మా ఇద్దరినీ ఒకే చోట సమాధి చెయ్యండి.' అని సూసైడ్ నోట్ లో రాసి ఉంది. అయితే, తమ పిల్లలది ఆత్మహత్య కాదని.. హత్య అని విచారించి తమకు న్యాయం చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.

# ఎయిర్‌క్రాఫ్ట్ క్లీన్ చేస్తుండగా ప్రమాదం

**ఎయిర్‌ఫోర్స్ అధికారి మృతి**

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05:హకింపేట్ లోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో ఓ అధికారి మృతి చెందారు. ఎయిర్ క్రాఫ్ట్ క్లీనింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ఎజెక్షన్ సీట్ తలపై పడినట్లు తెలుస్తోంది. దీంతో తీవ్రంగా గాయపడిన ఎయిర్ ఫోర్స్ అధికారి.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అయితే, ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రమాదం రెండు రోజుల క్రితం అంటే.. ఫిబ్రవరి 3వ తేదీన జరిగిందని అధికారులు వెల్లడించారు. చనిపోయిన ఆఫీసర్.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హరి వీర్ చౌదరి గా అధికారులు తెలిపారు. గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం అధికారి భౌతికకాయాన్ని.. ఎయిర్ ఫోర్స్ అధికారులు ఉత్తరప్రదేశ్ కు తరలించినట్లు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అల్వాల్ పోలీసులు తెలిపారు.

# ప్రత్యేక హోదా సాధ్యమేనా

న్యూఢిల్లీ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేకహోదా అనేది భారీ ఎన్నికల ప్రచార అంశం. రెండు ఎన్నికలను ఆ అంశం ప్రభావితం చేసింది. అయితే రెండు సార్లు హామీ నెరవేరలేదు. రెండు సార్లు రెండు రాజకీయ పార్టీలు లాభపడ్డాయి. ఇప్పుడు మరో సారి ఆ టాపిక్ ను ఎత్తేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు సిద్ధంగా లేవు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం దూకుడుగా ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోంది. దీక్షలు , ధర్నాలతో ముందుకు వెళ్తోంది. సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ కూడా అదే చేస్తున్నారు. ఇతర ప్రజా సంఘాలు కూడా తెరపైకి వస్తున్నాయి. ఎన్నికల్లో ఈ అంశం ద్వారా ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహోదా అంశంపై ప్రధాన రాజకీయ పార్టీలు ఎప్పుడో మాట్లాడటం మానేశాయి. టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ప్రత్యేకహోదాను ఎన్నికల అంశంగా చేసేందుకు ఆసక్తిగా లేవు. కానీ షర్మిలతో పాటు జై భారత్ నేషనల్ పార్టీ చీఫ్ జేడీ లక్ష్మినారాయణ హోదా అంశాన్ని గట్టిగా తెరపైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు ఢిల్లీ రాజకీయాలకు ముడి పెడుతున్నారు. ఇటీవల వీవీ లక్ష్మినారాయణ ఈ అంశంపై దూకుడుగా మాట్లాడుతున్నారు. ప్రజా సంఘాల సాయంతో ఆయన దీక్షలు కూడా నిర్వహిస్తారు. ప్రజలలో చైతన్యం రావాలి.. ఏపీకి ప్రత్యేక హోదా విషయం పోరాడాలి అని పిలుపునిచ్చారు జై భారత్ పార్టీ నేత, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాణ.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పాస్ కాకుండా చూడాలని ఆయన అంటున్నారు. 2019 నుంచి ప్రతిసారీ రాష్ట్రానికి చెందిన ఉభయపార్టీలు.. ఎన్డీఏకు మద్దతు పలికాయని.. 14వ ఫైనాన్స్ కమిషన్ ఎక్కడా ప్రత్యేక హోదా ఇవ్వకూడదని చెప్పలేదని లక్ష్మినారాయణ అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలంటే ఇవ్వొచ్చని కమిషన్ చెప్పిందని అయనంటున్నారు.ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ప్రత్యేకహోదా అస్త్రంలో ప్రధానంగా ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఢిల్లీలో ధర్నా కుడా చేశారు. పార్లమెంట్ లో కేంద్రాన్ని నిలదీయాలని వివిధ పార్టీల నేతల్ని కూడా కలిశారు. కొంత మంది ఏఐసీసీ నేతలతో కలిసి ఏపీ భవన్ లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకహోదా విషయంలో ప్రస్తుతం సీఎం జగన్ గతంలో చేసిన భారీ ప్రకటనల్ని మీడియా ముందుకు వినిపించారు. పార్టీలన్నీ ఏపీని మోసం చేశాయని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేకహోదాను ఇస్తామని రాహుల్ గాంధీ చెబుతున్నారు. గతంలోనూ అదే ప్రధాన హామీగా ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీకి పెద్దగా బలం లేకపోవడంతో ఆ హామీకి విలువ లభించలేదు. కానీ ఇప్పుడు షర్మిల లాంటి నాయకత్వం రావడంతో.. హోదా అంశంపై చర్చ జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. షర్మిల కూడా ఇదే అంశాన్ని హైలెట్ చేయాలనుకుంటున్నారు. ప్రధాని మోదీకి కూడా లేఖ రాశారు. హోదా అంశంపబై చర్చ జరిగితే కాంగ్రెస్ పార్టీకి మరింత మేలు జరిగే అవకాశం ఉంది.ప్రత్యేకహోదాను ఎన్నికల అంశంగా చేయడానికి షర్మిల, లక్ష్మినారాయణ ప్రయత్నిస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. ప్రత్యేకహోదా వస్తే ప్రతి జిల్లా హైదరాబాద్ అవుతుందని జగన్ చెప్పారు. ఇన్‌కంట్యాక్స్ కూడా కట్టాల్సిన అవసరంలేదని జగన్ గొప్పగా చె?ప్పేవారు. ప్రతీ నెలా దీక్షలు చేసేవారు. విద్యా సంస్థల్లో సమావేశాలు పెట్టారు. విద్యార్థులతో ఆవేశపూరిత ప్రసంగాలు ఇప్పించేవారు. ఆయన శ్రమ ఫలించింది.. ఇరవై రెండు ఎంపీ సీట్లు గెల్చుకున్నారు. కానీ హోదా కోసం ఆయన ఈ ఐదేళ్లలో చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. రాజ్యసభలో కేంద్రానికి వైసీపీ ఎంపీల మద్దతు కీలకం అయినప్పుడు కూడా ఎలాంటి షరతులు పెట్టలేదు.

దీంతో జగన్ తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇప్పుడు హోదా అంశాన్ని మొత్తంగా పక్కన పెట్టేశారు. గత రెండు ఎన్నికల్లోనూ ఇదే ఎన్నికల అంశం అయింది. హామీ?లు ఇచ్చిన రాజకీయ పార్టీలు లాభపడ్డాయి. కానీ హోదా మాత్రం రాలేదు. దీంతో ఈ అంశంపై ప్రజల్లో ఆసక్తి తగ్గిపోయినట్లయింది. ఇప్పుడు ఏపీ కాంగ్రెస్, జై భారత్ నేషనల్ పార్టీలు కలిసి హోదా అంశంపై ప్రజల్ని చైతన్యవంతం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయి.ప్రత్యేకహోదా అంశాన్ని రెండు ఎన్నికల్లో వాడేశారు కానీ ప్రత్యేకహోదా రాలేదు. చంద్రబాబు హయాంలో ప్రత్యేక ప్యాకేజీ అయినా వచ్చింది కానీ.. వైసీపీ హయాంలో అసలు ఊసే లేదు. కావాల్సినన్ని అప్పులు ఇస్తున్నారు కదా.. అదే హోదా అనుకున్నారన్న సెటైర్లు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఇప్పుడు రాజకీయ పార్టీలు మళ్లీ ప్రత్యేకహోదా అంటే ప్రజలు ఎంత మేర నమ్ముతారన్న సందేహాలు సహజంగానే వస్తున్నాయి. ప్రజల్ని నమ్మించగలిగితే.. ఆ నినాదం ఎత్తుకున్న వారికి రాజకీయంగా మేలు జరుగుతుంది. షర్మిల ఈ విషయంలో కాస్త దూకుడుగా ఉన్నారు.

చెప్పారు.అయినా బుద్ధిరాలేదని, ఒళ్లు దగ్గర పెట్టుకోండి..సరిగా మాట్లాడండీ అని అయన హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు ఉందని, కాని ఇంత దిగజారే విధంగా మాట్లాడొద్దని అయన అన్నారు.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారగొండ వెంకటేష్ మాట్లాడుతూ.. బాల్క సుమన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే చెప్పు దెబ్బలు తప్పవన్నారు. బాల్క సుమన్ అమాయక విద్యార్థినుల జీవితాల తో ఆడుకున్న నీచుడని అయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమం లో శ్రీకాంత చారి, వేణుగోపాల్ రెడ్డి చావుకు బాల్క సుమన్ కారణమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు తెలంగాణ కోసం కష్ట పడుతున్నారని అయన అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వున్నకైలాష్ నేత మాట్లాడుతూ.. రెండు నెలల లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వొస్తున్న ఆధరణచూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెప్పు చూపిస్తే తెలంగాణ ప్రజలు నిన్ను బట్టలుడదీసి కొడతరని, నీటి విషయం పై జరిగిన దోపిడీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడితే హరీష్ రావు, కేటీఆర్, లు సమాధానం చెప్పలేక నోరు పారేసుకుంటున్నారన్నారు. బాల్క సుమన్ దళిత ద్రోహి, తిండికి లేక ,రబ్బరు చెప్పులతో తిరిగే నీకు వేల కోట్లు ఎలా వొచ్చాయని, బడుగు బలహీన వర్గాల ద్రోహి కేసీఆర్ కు కొమ్ము కాసిన నీకు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. మీ పార్టీ అవినీతి పై రేపు అమరు వీరుల స్థూపం దగ్గర చర్చకు సిద్ధమా అని అయన అన్నారు.

సంతోషకరమైన జీవితానికి పరిశుభ్రత తొలిమెట్టు' అంటాడో రచయిత. ఎంత మంచి ఆహారమైనా పరిశుభ్రంగా లేకపోతే? అనారోగ్యానికి దారితీస్తుంది. అతిసార, శ్వాసకోస వంటి వ్యాధులతో ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా అనేకమంది పిల్లలు చనిపోతున్నారు. దీనికి కారణం పరిసరాలు శుభ్రంగా లేకపోవడమేనని ప్రపంచ ఆరోగ్యసంస్థ చెబుతోంది.ఒక్క చేతులు శుభ్రపరుచుకుంటేనే? దాదాపు 50శాతంపైగా అతిసారసంబంధిత వ్యాధులు, 20 నుంచి 30 శాతం శ్వాస సంబంధిత వ్యాధులను నివారించవొచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. 'నీ శరీరం ఒక దేవాలయం. దానిని శుభ్రంగా వుంచుకో' అంటారు బికెఎస్ అయ్యంగార్. స్వచ్ఛ భారత్ అభియాన్ వంటి ప్రచారాలు ఎన్ని వచ్చినా? పల్లెల నుంచి మహానగరాల వరకూ అపరిమితమైన చెత్త, ధూళి పేరుకుపోతోంది. ఇది పర్యావరణానికి హానికరంగా మారింది.నేడు మన దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో పేరుకుపోతున్న చెత్త, వ్యర్థ పదార్థాలను ప్రధానంగా చెప్పుకోవాలి. వీధులు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం ఉండడం సర్వసాధారణం. దీనివల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతోంది. వీధుల్లో చెత్త వేయడమే కాకుండా బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం, మల మూత్ర విసర్జన చేయడం వంటివి కూడా పరిసరాల అశుభ్రతకు కారణమౌతున్నాయి. పరిశుభ్రత కేవలం భౌతిక పరిసరాలకే పరిమితం కాదు. ఇందులో వ్యక్తిగత పరిశుభ్రత కూడా ఉంటుంది. వ్యాధుల వ్యాప్తిని నిరోధించడానికి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి పరిశుభ్రతను పాటించడం అవసరం. 'పరిశుభ్రత అనేది పరిపూర్ణ ప్రమాణాల యొక్క ముఖ్య



లక్షణం. అత్యుత్తమ నాణ్యతా ప్రమాణం' అంటారు గాంధీజీ. అయితే, కంటికి కనిపించని రెండో కోణం కూడా వుంది. అదే, పారిశుధ్య కార్మికుల నిరంతర శ్రమ. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా వీధులను, ఇళ్లను శుభ్రం చేసే పనిలో వారి జీవితాలను మైనంలా కరిగిస్తుంటారు. మాన్యువల్ స్కావెంజర్లది మరీ దయనీయమైన గాథ. గత ఐదేళ్ల కాలంలో సెప్టిక్ ట్యాంక్‌ల్లో పడి, మురుగు కాల్వల్లో పడి 399 మంది మాన్యువల్ స్కావెంజర్లు చనిపోయారని ప్రభుత్వ అధికారిక సమాచారం. ఊళ్లు, నగరాల పరిశుభ్రత కోసం వీళ్ల జీవితాలను ఫణంగా పెడుతున్నారు. అయినా లభించేది అరకొర వేతనాలే. ఇటీవల పారిశుధ్య కార్మికులు వేతనాలు పెంచాలని సమ్మె చేయాల్సి వచ్చింది. చివరకు రాష్ట్రప్రభుత్వం దిగొచ్చినా?ఏ మేరకు వారి అవసరాలు తీర్చుతారనేది చూడాల్సిందే.పరిశుభ్రత అవశ్యకత, ప్రయోజనాల గురించి తెలిసినప్పటికీ, మన దేశం ఈ సమస్యతో పోరాడుతూనే ఉంది. 'స్వచ్ఛభారత్' పథకం? ప్రకటనలకే పరిమితమైంది. వీధుల్లో చెత్తాచెదారం, పొంగిపొర్లుతున్న చెత్త కుండీలు, అపరిశుభ్రంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్లు నిత్యం కనిపించే దృశ్యం. చిన్నపాటి వర్షం వచ్చినా?రోడ్లన్నీ అశుద్ధంతో నిండుకుంటాయి. ఈ నేపథ్యంలోనే ప్రతి యేటా జనవరి 30న 'జాతీయ పరిశుభ్రత దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా, ఆరోగ్యంగా వుంచుకోవడం ప్రాథమిక కర్తవ్యంగా గుర్తు చేసేందుకు ఈ వేడుకను నిర్వహిస్తారు. ఇంటి నుంచి పని ప్రదేశం వరకు పరిసరాలను శుభ్రంగా వుంచడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తారు. 'ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముంగిలి శుభ్రంగా వుంచుకుంటే? దేశమంతా శుభ్రంగా వుంటుంది' అంటారు మదర్ థెరిస్సా. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేయాల్సిన సమయం ఇది. అందరం చేయి చేయి కలుపుదాం?మన పరిసరాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చుకోడానికి కృషి చేద్దాం.

# హస్తం గూటికి ప్రభాకరరెడ్డి..?

మెదక్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: గత కొద్ది రోజులుగా నిత్యం వార్తల్లో ఉంటున్నరు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.. అయన ఏం చేసినా, చేయకపోయినా ఇటీవలి కాలంలో నిత్యం వార్తల్లో ఉంటున్నాడు. మొన్నటికి మొన్న ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ముగ్గురు ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినప్పటి నుండి ఈయన పైన పెద్ద చర్చే నడుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాజీ మంత్రి హరీష్ రావుకు అత్యంతసన్నిహితంగా ఉండే కొత్త ప్రభాకర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మరో ముగ్గురు ఎమ్మెల్యేలతో కలిసి కలవడం పెద్ద సెన్సేషనల్ అయ్యింది.ఇప్పుడు ఇప్పుడే ఆ విషయం మరిచిపోతున్న తరుణంలో, కొత్త ప్రభాకర్ రెడ్డి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాకపోవడంతో మళ్ళీ ఆయన పై ఇటు బీఆర్ఎస్ పార్టీతో పాటు బయట కూడా మళ్ళీ చర్చ మొదలైంది. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కానీ అందులో ఒక్క కొత్త ప్రభాకర్ రెడ్డి మాత్రమే కేసీఆర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరు కాలేదు. తన నియోజకవర్గ పరిధిలో ఏమైనా ముఖ్యమైన కార్యక్రమాలు ఉండి ఈ కార్యక్రమానికి హాజరు కాలేదా అంటే.. అదేం లేదంటున్నారు పార్టీ నేతలు. ఫిబ్రవరి 1వ తేదీన మొత్తం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హైదరాబాద్ లోనే ఉన్నాడట.హైదరాబాద్ లో ఉండి కూడా కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఎందుకు హాజరు కాలేదు అనేది ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మారుతాడని, కాంగ్రెస్ పార్టీలో చేరుతారని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారట..అందుకే ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశాడని, తనతో పాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలను తీసుకెళ్లాడని ప్రచారం చేస్తున్నారట. సీఎం రేవంత్ రెడ్డిని కలవడానికి కొత్త ప్రభాకర్ రెడ్డే అపాయింట్మెంట్ తీసుకున్నాడని, ఆ విషయం బీఆర్ఎస్ పార్టీ పెద్దలకు కూడా తెలియదు అని, కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యతిరేక వర్గం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా ప్రచారం చేస్తున్నారట.త్వరలోనే కారు పార్టీ నుండి, హస్తం పార్టీలోకి మారుతాడనే ఒక ప్రచారం జోరుగా జరుగుతున్న సమయంలో, కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమానిక కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరు కాకపోవడం అనేది ఇప్పుడు అందరిని ఆలోచనలో పడేసిందట. కొత్త ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే కావలనేది చాలా రోజుల కల. అతను మెదక్ ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ నుండి రెండు సార్లు గెలిచాడు. ఎంపీగా ఉన్నప్పటి నుండి ఎమ్మెల్యే కావలనేది ఆయన కల. అందుకే మొన్న జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే టికెట్‌ను కొత్త ప్రభాకర్ రెడ్డి ఇచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావుకు అత్యంత నమ్మకస్థుడుగా పేరు ఉంది. ఎన్నికల ప్రచారంలో కూడా ప్రభాకర్ రెడ్డిపై కత్తి దాడి జరిగినప్పుడు ఆయనను ఆసుపత్రిలో చేర్పించి, ప్రచార బాధ్యతను మొత్తం చూసుకుంది కూడా హరీష్ రావునట.బీఆర్ఎస్ పార్టీలో కూడా కొత్త ప్రభాకర్ రెడ్డికి మంచి పేరే ఉందని, ప్రభాకర్ రెడ్డి పార్టీ మారుతాడనే జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ పార్టీ కొట్టి పారేస్తుందట. హరీష్ రావుని కాదని కొత్త ప్రభాకర్ రెడ్డి అలాంటి నిర్ణయం తీసుకోరని బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు గట్టి నమ్మకంతో ఉన్నారట. దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం, పార్టీ అధికారం కోల్పోవడం ఎమ్మెల్యేకు సరైన ప్రోటోకాల్ ఇవ్వడం లేదని ముఖ్యమంత్రి కలిశాడని చెబుతున్నా.. ఇటీవలి కాలంలో కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యవహార శైలి మాత్రం కొంత ఎవరికి అంతు చిక్కడం లేదని, కేసీఆర్ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఎందుకు హాజరుకాలేదు..? పార్టీకి చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడంపై కేసీఆర్ ఏమైనా మందలించి ఉంటాడా..? లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన తర్వాత కేసీఆర్‌ను కలిసే ధైర్యం చేయలేక పోతున్నాడా? ఇలా అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి..!

# మేడారంలో స్పెషల్ ఎట్రాక్షన్ గా మ్యూజియం

వరంగల్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: ఆదివాసీల జీవన విధానమే వేరుగా ఉంటుంది. ఆధునిక సమాజానికి దూరంగా అడవుల్లో, కొండల్లో జీవించే వీరంతా దాదాపుగా స్థానికంగా అడవుల్లో లభించే వాటితోనే తమకు కావాల్సిన వస్తువులు తయారు చేసుకుంటారు. ముఖ్యంగా వీరు వినియోగించే పనిముట్లు అన్ని అడవి నుంచి వచ్చినవే ఉంటాయి. మట్టిపాత్రల్లో వంట చేసుకోవడం, కర్ర బొంగుల్లో ఆహార పదార్థాలు నిల్వ ఉంచుకోవడం, గడ్డితో పేనిత తాళ్లనే వినియోగంచడం ఇలా చెప్పుకుంటే ఒకటా, రెండా వందల కొద్దీ వస్తువులు ఉంటాయి. కాలక్రమంలో వారి నుంచీ ఈ వస్తువులు మాయమవుతున్నాయి. ప్రతి పల్లెకు, గూడేలకు సైతం ఆధునిక పద్ధతులు విస్తరించడంతో చాలా మంది మైదాన ప్రాంతంలో వాడే వస్తువులనే వినియోగిస్తున్నారు. కాలగర్భంలో కలిసిపోతున్న ఈ అరుదైన వస్తువులన్నీ సేకరించి తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరలో అద్భుతమైన మ్యూజియం ఏర్పాటు చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు ఈ అరుదైన వస్తువులను కన్ను ఆర్పకుండా చూస్తున్నారు. ఆదివాసి గిరిజనుల జీవనశైలి, వారు వాడిన వస్తువులతో మేడారంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం ముచ్చటగొలుపుతోంది. ఈ మ్యూజియం గిరిజనుల జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. వందల ఏళ్ల క్రితం ఆదివాసీలు వాడిన వస్తువులు, ధరించిన దుస్తులను ఇక్కడ చూడొచ్చు. మేడారం జాతర ప్రాంతంలో 5 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 2018లో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేశారు.ఆదివాసి గిరిజన మ్యూజియం. గిరిజనుల జీవనం శైలిని ప్రతిబింబించేలా ఈ మ్యూజియం రూపొందించడం విశేషం.ప్రధాన ధ్వారం నుంచి లోపలకి వెళ్లగానే ఆదివాసీల ఆరాధ్యుడు కొమరం భీం విగ్రహం కనిపిస్తుంది. అ తర్వా వనదేవతలైన సమ్మక్క, సారక్క జాతర విశేషాలతో కూడిన ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఇంకొంచెం ముందుకు వెళ్లగానే ఆదివాసి గిరిజనుల వందల సంవత్సరాల క్రితం వాడిన వస్తువులు దర్శనమిస్తాయి. వేట కోసం వాడిన విల్లంబులు, బాణాలు, బరిసెలు ఇతర వేట వస్తువులు మనకు కనిపిస్తాయి. మరోవైపు పండుగ వేళల్లో ధరించే వేషధారణ సంబంధించిన దుస్తులు, డోలు వాయిద్యాలు సైతం మ్యూజియంలో భద్రపరిచారు. అడవిలో దొరికే వివిధ రకాల చెట్లు వాటి వేర్లను సైతం సందర్శకుల కోసం మ్యూజియంలో ఉంచారు. అంతేకాకుండా గిరిజనులు అలంకరణలో ఉపయోగించే చేతి కడియాలు, వడ్డానం కాళ్ళ కడియాలు, తదితర అలంకరణ వస్తువులు ఇక్కడ కనువిందు చేస్తాయి.ఇక మ్యూజియంలోని మొదటి అంతస్తులో పూర్తిగా ఫోటో గ్యాలరీ కోసం ఏర్పాటు చేశారు. గిరిజనుల జీవన శైలికి సంబంధించిన గిరిజనులు వంట చేసుకోవడం, అడవికి వెళ్లడం, పశువులను తీసుకువెళ్లడం, వేట తదితర ఫోటోలు కనిపిస్తాయి. మరోవైపు మేడారం జాతరకు సంబంధించిన వన దేవతల ఫోటోలు గద్దెల వద్ద భక్తుల సందడి తోపాటు ఎడ్లబండ్లపై వచ్చే భక్తుల ఫోటోలు, శివశక్తుల పూనకాలు ఏర్పాటు చేశారు. 1980 కి ముందు ఫోటోలు సైతం కనిపిస్తాయి. అంతేకాకుండా ఈ మ్యూజియంలో గిరిజనుల జీవనశైలి మేడారం సమ్మక్క సారలమ్మలకు సంబంధించిన చరిత్ర ఆడియో, వీడియో రూపంలో వినిపించడానికి సైతం ఏర్పాటు చేశారు.జాతరకు వచ్చే ప్రతి భక్తులు ఈ మ్యూజియాన్ని సందర్శించి గిరిజనుల జీవన శైలిని ఈ మ్యూజియంలో తెలుసుకుంటున్నారు. జాతరకు వచ్చే ప్రతి భక్తులు ఈ మ్యూజియాన్ని సందర్శించి గిరిజనుల జీవన శైలిని ఈ మ్యూజియంలో తెలుసుకుంటున్నారు.

# ప్రత్యర్థులు లక్ష్యంగా రాజకీయ వేధింపులు

## ఇడి విచారణలపై విపక్ష నేతల ఆందోళన

న్యూఢిల్లీ : రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. తాజాగా టిడిపి నేత వర్ల రామయ్య జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిఇజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే అయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు ఏడు గంటలకు పైగా ప్రశ్నించి, అరెస్ట్ చేయడం బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌ను లక్ష్యంగా చేసుకోవడం దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి వీరిని లక్ష్యంగా చేసుకుంది. బీహార్లో మహాకూటమి ప్రభుత్వం నుండి నితీష్ కుమార్ వైదొలిగి బిజెపి పంచన చేరిన మరుసటి రోజే ఇడి విచారణ పక్రియ ప్రారంభం కావడం గమనార్హం. సిబిఐ నమోదు చేసిన కేసు ఆధారంగా తేజస్వీ తండ్రి, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు కూడా ఇటీవలే ఇడి నోటీసులు జారీ చేసింది. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా దశాబ్దాల తరబడి లాలూ సాగిస్తున్న పోరాటం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఏ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే! అయినా, భయపడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు ఇడి దాడులను అడ్డుకోవడంతో పాటు, ఆ సంస్థ సిబ్బందిపై కేసులు నమోదు చేశాయి. తాజాగా జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఇడి అధికారులు తన ప్రతిష్టను దెబ్బతీస్తున్నారంటూ కేసు దాఖలు చేశారు. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దీనిపై ఉమ్మడిగా పోరాడాల్సి ఉందని సిపిఎం నేత సీతారాం ఏచూరి అభిప్రాయపడ్డారు.

# జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో శ్రీ చైతన్య పాఠశాల

## నాగర్ కర్నూల్ విద్యార్థుల విజయభేరి



నాగర్ కర్నూల్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: ఫిబ్రవరి 3, 2024 మహబూబ్ నగర్ లో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో 11 శ్రీ చైతన్య బ్రాంచ్ లకు చెందిన విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొని విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, డిఇఓ రవీందర్, ఎంఈఓ జయశ్రీ పాల్గొని ప్రతి విద్యార్థికి చదువు ఎంత ప్రాముఖ్యమో ఆటలు కూడా అంతే అవసరమని ప్రతి విద్యార్థి ఏదో ఒక ఆటలో ప్రావీణ్యం సంపాదించాలని తెలియజేశారు. ఈ పోటీలలో నాగర్ కర్నూల్ శ్రీ చైతన్య విద్యార్థులు సీనియర్ గర్ల్స్ త్రో బాల్,100ఎ రన్నింగ్, చెస్ లో ఎబిబి ప్రైజ్ మరియు క్యారమ్స్ లో 2నిట ప్రైజ్, జూనియర్ గర్ల్స్ ఖో ఖో, చెస్ లా ఎబిబి ప్రైజ్, కబడ్డీ ,100ఎ రన్నింగ్ లో 2నిట ప్రైజ్ మరియు జూనియర్ బాయ్స్ 100ఎ రన్నింగ్ 1బబి ప్రైజ్ మరియు సీనియర్ బాయ్స్ 100ఎ రన్నింగ్ 2నిట ప్రైజ్ గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజీవ్ ప్రియదర్శన్, కోఆర్డినేటర్ మధుసూదన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




కొరటాల శివతో దేవర సినిమా చేస్తున్న ఎన్టీఆర్ ఆ సినిమాను మొదట ఒకే పార్ట్ గా తీయాలని అనుకుని మధ్యలో రెండు భాగాలని ట్విస్ట్ ఇచ్చారు. సో ఇప్పుడు ఈ సినిమా కోసం రెండు భాగాల కోసం ఎన్టీఆర్ డేట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సినిమాతో పాటుగా బాలీవుడ్ లో వార్ 2 షూటింగ్ లో కూడా ఎన్టీఆర్ పాల్గొనాల్సి ఉంది. ఓ పక్క దేవర మరోపక్క వార్ 2 ఈ రెండు ప్రాజెక్ట్ ల మీద తారక్ స్పెషల్ ఫోకస్ పెట్టాడు. ఈ రెండు సినిమాలను పూర్తి చేశాక ప్రశాంత్ నీల్ సినిమా ఉంది. ఐతే లేటెస్ట్ గా యువ దర్శకుడు రాహుల్ సంకృత్యన్ కూడా ఒక పీరియాడికల్ కథతో ఎన్టీఆర్ ని కలిశాడని తెలుస్తుంది. టాక్సీవాలా తో తొలి సినిమా సర్ ప్రైజ్ హిట్ అందుకున్న రాహుల్ సెకండ్ అటెంప్ట్ గా చేసిన నాని శ్యామ్ సింగ రాయ్ సినిమా కూడా సూపర్ హిట్ అందుకుంది. ఈ రెండు సినిమాలతో డైరెక్టర్ గా తనకంటూ ఒక మార్క్ సెట్ చేసుకున్న రాహుల్ సంకృత్యన్ తన థర్డ్ అటెంప్ట్ గా భారీ ప్లానింగ్ లో ఉన్నాడు. ఎన్టీఆర్ కోసం ఒక అద్భుతమైన కథ రెడీ చేశాడట రాహుల్ సంకృత్యన్ అయితే తారక్ ఈ సినిమాకు డేట్స్ ఇవ్వాలంటే ఎలా లేదన్నా సరే 3 ఏళ్లు వెయిట్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం దేవర రెండు భాగాలు.. వార్ 2 వీటితో పాటుగా ప్రశాంత్ నీల్ సినిమా కూడా లైన్ లో ఉంది. ఈ సినిమాలన్నీ పూర్తి చేయాలంటే ఎలా లేదన్నా 3 ఏళ్ల దాకా టైం పడుతుంది. మరి అప్పటివరకు రాహుల్ సంకృత్యన్ వెయిట్ చేస్తాడా లేదా అన్నది తెలియాల్సి ఉంది. తారక్ కోసమే అన్నేళ్లు వెయిట్ చేయడం కష్టం కాబట్టి కచ్చితంగా రాహుల్ మరో కథతో వేరే హీరోతో సినిమా చేసే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఎన్.టి.ఆర్ నిజంగానే ఈ సినిమా చేసే ఛాన్స్ లేకపోతే మాత్రం మరో హీరోతో ఈ కథ తెరకెక్కించే ప్లాన్ చేస్తాడు. మరి రాహుల్ ఎన్టీఆర్ ఈ కాంబో తెర మీద చూసే అవకాశం ఉంటుందా లేదా అన్నది చూడాలి. స్టార్ హీరోలు కూడా కొత్త కొత్త కథలతో ఫ్యాన్స్ ని మెప్పించాలని చూస్తున్నారు. ఈ క్రమంలో యువ దర్శకులతో పని చేయాలని చూస్తున్నారు.

# ప్రభాస్-బ్రహ్మానందం మళ్లీ పండిస్తారా?




ప్రభాస్-బ్రహ్మానందం మధ్య కామెడీ ట్రాక్ ఏరేంజ్ లో పండుతుందో చెప్పాల్సిన పనిలేదు. ఫ్లాప్ అయిన 'రెబల్' లో సైతం వాళ్లిద్దరి మధ్య కామెడీ బాగా పండింది. అటుపై 'మిర్చి'లోనూ ఆ కాంబినేషన్ బాగా వర్కౌట్ అయింది. ఆ రెండు చిత్రాల్లోనూ దర్శకులు బ్రహ్మానందం పాత్రని చక్కగా డిజైన్ చేయడంతోనే సాధ్యమైంది. అందుకు తగ్గట్టు ప్రభాస్ కామెడీ టైమింగ్ కూడా బాగా కలిసొచ్చింది. సైలెంట్ గా ఎలాంటి ఎక్స్ ప్రెషన్ లేకుండా బ్రహ్మానందంతో కామెడీ పండించడం డార్లింగ్ కే చెల్లింది. అయితే ఆ తర్వాత మళ్లీ కాంబినేషన్ లో సినిమా రాలేదు. ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అయిపోవడంతో కామెడీకి పూర్తిగా దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో మారుతి దర్శకత్వంలో హారర్ కం కామెడీ థ్రిల్లర్ రాజాసాబ్ చేస్తున్నాడు. ఈ సినిమాపై అంచనాలు బాగానే ఉన్నాయి. ప్రభాస్ పిలిచి మారుతికి ఛాన్స్ ఇచ్చాడు. తనలో కామెడీ సెన్స్ నచ్చి ఛాన్స్ ఇచ్చిన చిత్రం ఇది. ఈ నేపథ్యంలో కామెడీకి పెద్ద పీట వేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఈ సినిమాలో బ్రహ్మానందాన్ని కూడా తీసుకున్నారని సమాచారం. ముఖ్యమైన పాత్ర కోసం బ్రహ్మంనదంకి ఎంపిక చేసారుట. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన కూడా రిలీజ్ చేయడానికి యూనిట్ రెడీ అవుతున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే మిర్చి తర్వాత ఈ కాంబినేషన్ లో మంచి కామెడీని ఎక్స్ పెక్ట్ చేయోచ్చు. ఇప్పటికే డార్లింగ్ లుంగీ లుక్ చూస్తేనే నవ్వు తెప్పిస్తుంది. అతడిలో కామెడీ టింజ్ ని మరోసారి మారుతి తట్టిలేపుతున్నట్లు కనిపిస్తుంది. ఇందులో మాళవిక మోహనన్ నభా నటేష్ కథానాయికలుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ చిత్రాన్ని నిర్మిస్తుంది. థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. 2025 సంక్రాంతికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# ప్రముఖ దర్శకుడి భార్యపై కంగనా ఫైర్



ఫైర్ బ్రాండ్ క్వీన్ కంగన పరిచయం అవసరం లేదు. ఎదుట ఉన్నది ఎంతటివారైనా కంగన భయపడక ఎదురిస్తుంది. ఘాటైన కామెంట్లతో విరుచుకుపడుతుంది. బాలీవుడ్ లో చాలా మంది ప్రముఖులతో పాటు శివసేన నాయకులు కూడా క్వీన్ బాధితులు. ఇప్పుడు పాపులర్ దర్శకుడి భార్యపై తుపాకి గుళ్లు కురిపించింది. వివరాల్లోకి వెళితే... ఇటీవలే ప్రముఖ దర్శకనిర్మాత విధు వినోద్ చోప్రా ట్వెల్త్ ఫెయిల్ చిత్రంతో బ్లాక్ బస్టర్ కొట్టిన సంగతి తెలిసిందే. క్రిటిక్స్ నుంచి ప్రశంసలు పొందిన ఈ చిత్రం ఆస్కార్ రేసులోకి కూడా వెళుతోంది. ఈ సినిమాపై చాలా మంది సినీప్రముఖులు ప్రశంసలు కురిపించారు. అయితే ఈ సినిమాని థియేటర్లలో కాకుండా ఓటీటీలో రిలీజ్ చేయాల్సిందిగా విధు వినోద్ చోప్రా భార్య, ప్రముఖ జర్నలిస్ట్ అనుపమ చోప్రా సూచించారట. ఈ విషయం తెలిసాక క్వీన్ కంగన సదరు దర్శకుడి భార్యామణిపై విరుచుకుపడింది. కంగనా ఎక్స్ ఖాతాలో ఒక ట్వీట్‌లో "విధు సర్ భార్య అనుపమ చోప్రా సినిమా జర్నలిజం రంగానికి అప్రతిష్ట. ఆమె జెనోఫోబియాను ప్రదర్శించడమే కాకుండా యువ, తెలివైన మహిళలపై తీవ్ర అసూయను చూపుతూ అభద్రతను కలిగి ఉంటుంది. ఆమె తన స్వంత భర్తను చూసి అసూయపడటంలో ఆశ్చర్యం లేదు. తన వెబ్‌సైట్ అలాగే ఇతర వెంచర్‌లను స్థాపించడానికి అతడి (విధు) పేరును, సంపదను ఉపయోగించుకుంటుంది. అసలైన ప్రతిభకు, మంచి చిత్రాలకు వ్యతిరేకంగా బాలీవుడ్‌లోని గాసిప్ సర్కిల్స్‌తో కలిసి పని చేస్తోంది. తనను తాను సరిదిద్దుకోవడానికి అనుపమ తన 'బాలీవుడ్ వైఫ్ కార్డ్'ని ఫిల్మ్ సమావేశాలలో ప్రదర్శిస్తుంది" అని ఘాటైన వ్యాఖ్యలు చేసింది. ఇటీవలి బ్లాక్‌బస్టర్- ట్వెల్త్ ఫెయిల్‌ను థియేటర్లలో కాకుండా నేరుగా ఆలో విడుదల చేయాలని అనుపమ సూచించారు. దీనిపై కంగన తీవ్రంగా విరుచుకుపడింది. కంగనా వ్యాఖ్యలు ఆన్‌లైన్ చర్చలకు దారితీశాయి. డిజాస్టర్ తేజస్‌లో చివరిసారిగా కనిపించిన కంగనా రనౌత్ ఇప్పుడు తన తదుపరి దర్శకత్వ వెంచర్ 'ఎమర్జెన్సీ' విడుదల కోసం వేచి చూస్తోంది. ఇంతలో తన సొంత వెబ్‌సైట్‌తో దర్శకుడు విధు వినోద్ చోప్రా భార్య, ప్రముఖ సినీ జర్నలిస్ట్ అనుపమ చోప్రా వ్యాఖ్యలను కంగన తిప్పి కొట్టింది. అనుపమ్ చోప్రా తేజస్ సహా కంగన నటించిన చాలా సినిమాలపై ప్రతికూల సమీక్షలు రాసారు.

# [illegible]



సుహాస్ హీరోగా నటించిన అంబాజీపేట మ్యారేజీ బ్యాండు సినిమా శుక్రవారం రిలీజై పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. లవ్ స్టోరీగా మొదలైన బ్రదర్ అండ్ సిస్టర్ స్టోరీగా టర్న్ తీసుకుని ఎమోషనల్ ఎండ్ తో సినిమా ముగుస్తుంది. ఈ సినిమా చూసిన వారంతా కూడా సినిమాలో సుహాస్ సిస్టర్ గా చేసిన శరణ్య గురించి మాట్లాడుకుంటున్నారు. ఫిదా సినిమాతో పాపులర్ అయిన శరణ్య అప్పటి నుంచి వరుస సినిమాల్లో నటిస్తూ వస్తున్నారు. అయితే ఎలాంటి నటుడికైనా.. నటికైనా తమని తాము ప్రూవ్ చేసుకునే పాత్ర వచ్చినప్పుడే అసలు టాలెంట్ బయటకు వస్తుంది. అయితే ఆ టైం లో వారు తీసుకునే రిస్క్ ని బట్టి పాపులారిటీ కూడా వస్తుంది. ఈ క్రమంలో అంబాజీపేట సినిమాలో శరణ్య పాత్ర సర్ ప్రైజ్ చేస్తుంది. సినిమాలో ఒక సీన్ లో న్యూ××డ్ గా కనిపించింది. అయితే సినిమాలో కీలకమైన ఈ సీజ్ గురించి డైరెక్టర్ చెప్పగానే భయం వేసిందని శరణ్య రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పారు అంతేకాదు ఆ సీన్ గురించి భర్త ఇచ్చిన ప్రోత్సాహం గురించి చెప్పారు. ఆయన చెప్పిన ధైర్యంతోనే ఆ సీన్ చేశానని.. చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ కాబట్టి ధైర్యంగా నటించమని ఆయన చెప్పారు. ఆ సీన్ చేసే టైం లో ఐదుగురు మాత్రమే సెట్ లో ఉన్నారని చెప్పారు శరణ్య. ఫిదాలో సిస్టర్ పాత్రలో చేసిన శరణ్య ఆ సినిమా నుంచి చాలా సినిమాల్లో నటిస్తున్నా అంబాజీపేటలో అద్భుతమైన పాత్రలో నటించింది. కచ్చితంగా ఈ సినిమా చూసిన తర్వాత శరణ్యకి మంచి అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు. దుశ్యంత్ కటికనేని డైరెక్షన్ లో తెరకెక్కిన అంబాజీపేట మ్యారేజీ బ్యాండు సినిమాను జీఏ2 పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని డైరెక్ట్ చేశారు. సినిమాలో సుహాస్ కు జంటగా శివాని నటించింది. సుహాస్ నటించిన కలర్ ఫోటో, రైటర్ పద్మభూషణ్ సినిమాలు మంచి సక్సెస్ అందుకున్నాయి. తక్కువ బడ్జెట్ లో ఎమోషనల్ కంటెంట్ తో సినిమాలు చేస్తున్న సుహాస్ అందుకు తగినట్టుగానే ప్రేక్షకుల నుంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా తన ఇమేజ్ కి తగినట్టుగా సెలెక్ట్ చేసుకుంటున్న కథలు అకట్టుకుంటున్నాయి. లో బడ్జెట్ తో సుహాస్ చేస్తున్న సినిమాలు కమర్షియల్ గా వర్క్ అవుట్ అవుతుండటంతో సుహాస్ తో సినిమాలు చేసేందుకు దర్శక నిర్మాతలు అసక్తి చూపిస్తున్నారు.

# నాన్నకు ప్రేమతో సితార ఘట్టమనేని



కుమార్తె సితార ఘట్టమనేనితో సూపర్‌స్టార్ మహేష్ బాబు అనుబంధం ప్రతిసారీ అభిమానుల్లో చర్చగా మారుతుంటుంది. అలాగే పాపా అంటే సితారకు అమితమైన ప్రేమ. తన తండ్రి గారిపై ఎంతటి ప్రేమ? అంటే ప్రతిసారీ నమ్రత శిరోద్కర్ షేర్ చేస్తున్న వీడియోలు దానిని చెబుతూనే ఉన్నాయి. గారాల పట్టీ సితార - మహేష్ స్నేహితుల్లా కలిసిపోయి ప్రతిదీ ఆస్వాధిస్తుంటారు. వారి మధ్య అనుబంధం అభిమానులను ఎంతో ఎగ్జయిట్ చేస్తుంటుంది. ఇక మహేష్ నటించిన ప్రతి సినిమాని సితార ఘట్టమనేని తన సోషల్ మీడియాల్లో ప్రమోట్ చేస్తుంటారు. ఈసారి సంక్రాంతి బరిలో విడుదలైన గుంటూరు కారం చిత్రానికి సితార చేసిన ప్రమోషన్ ఇప్పుడు టాలీవుడ్ మీడియాలో చర్చగా మారింది. గుంటూరు కారం ప్రమోషన్స్ ని సితార ఎంతో వైవిధ్యంగా చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇంతకుముందు సూపర్ స్టార్ మహేష్‌తో కలిసి హైదరాబాద్ థియేటర్‌లో 'గుంటూరు కారం' షో చూసిన తర్వాత సోషల్ మీడియాలో ఈ చిత్రం గురించి సితార తొలి పోస్ట్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. అనంతరం సితార అనాథ పిల్లల కోసం ఏఎంబీ సినిమాస్‌లో గుంటూరు కారం ప్రత్యేక షో నిర్వహించారు. అక్కడితో ఆగకుండా ఆమె తన స్నేహితుల పార్టీ కోసం మహేష్‌కి చెందిన గుంటూరు కారం షర్ట్‌లో వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె దమ్ మసాలా సాంగ్ రీల్ తోను ఆకట్టుకుంది. ఇలా మూడు వారాల తర్వాత కూడా గుంటూరు కారం గురించి సర్వత్రా ముచ్చటించుకునేలా చేసింది సితార. నాన్నకు ప్రేమతో సితార అందించిన స్పెషల్ గిఫ్ట్ ఇది అని భావించాలి. ఇక సితారకు సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ ఉంది. మిలియన్ ల క్లిక్ లు లైక్ లతో హోరెత్తుతోంది. ఇది మహేష్ సినిమాల ప్రమోషన్స్ కి బిగ్ బూస్టర్ అనడంలో సందేహం లేదు. రాజమౌళి కోసం మహేష్ ప్రిపరేషన్ సూపర్ స్టార్ మహేష్ తన తదుపరి చిత్రం కోసం ప్రిపరేషన్ మోడ్ లో ఉన్నాడు. ఈ చిత్రానికి దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. ఫారెస్ట్ అడ్వెంచర్ కథాంశంతో తెరకెక్కనున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ ఇదని చెబుతున్నారు. దీని కోసం ఫిట్నెస్ ట్రైనర్ తో పాటు మహేష్ కారడవుల్లో తిరిగి వచ్చారు. జర్మనీలోని డీప్ ఫారెస్ట్ లో ఈ సినిమా కీలక సన్నివేశాల్ని చిత్రీకరించాల్సి ఉండగా, మహేష్ అక్కడి అరుదైన వాతావరణాన్ని అలవాటు పడటానికి సంసిద్ధంగా ప్రిపరేషన్ సాగించారని సమాచారం. మహేష్ బాబు తన రెండు వారాల జర్మనీ టూర్ ముగించి హైదరాబాద్ కి తిరిగి వచ్చారు. తదుపరి గుంటూరు కారం సక్సెస్ మీట్ లో అతడు కనిపించే వీలుంది.

## ఖమ్మంలో నలుగురు విదేశీయులు అరెస్ట్

ఖమ్మంహైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: నలుగురు బంగ్లాదేశ్ వ్యక్తులు ఖమ్మంలో అక్రమంగా నివాసం ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరంతా నకిలీ పత్రాలతో అధార్ సహా వివిధ ధ్రువపత్రాలు పొందారు. వీరిలో ఇద్దరికి ఇండియా పాస్‌పోర్టులు కూడా ఉండటం విశేషం. నకిలీ పత్రాలతో భారత్ లో ఉంటున్న నలుగురు నిందితుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను మొహమ్మద్ సాగర్ (బోడ సాగర్) (24), మొహమ్మద్ నూర్‌నబీ (షేక్ నూర్‌నబీ) (32), మహమ్మద్ అమినూర్ మండల్ (26) షేక్ జమీర్ (మహమ్మద్ జమీర్) (30)గా గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు వివరాలను ఖమ్మం పోలీసు కమిషనర్ సునీల్‌దత్ వెల్లడించారు. శాగురి ఖాతూన్ (శిల్ప) చాలా ఏళ్ల కిందట బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ముంబయికి వచ్చి పని చేసుకునేది. అక్కడ ఖమ్మం నివాసి అయిన బోడ రాములుతో పరిచయం ఏర్పడింది. తర్వాత బోడ రాములతో సహజీవనం చేసింది. వీరికి ఒక బాబు పుట్టాడు. అనంతరం శిల్ప బంగ్లాదేశ్ వెళ్లి తన సోదరులైన నూర్‌నబీ, మొహమ్మద్ సాగర్‌లను ముంబైకి తీసుకువచ్చింది. అనంతరం వీరంతా ఖమ్మంకి చేరుకున్నారు. బోడ రాములు తండ్రిగా, శిల్పను తల్లిగా పేర్కొంటూ సాగర్ కు అధార్ సంపాదించుకుని.. ఖమ్మం శ్రీనివాసనగర్‌లో నివాసం ఉంటన్నారు. వీరంతా సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తర్వాత వీరి బంధువైన షేక్ జమీర్ బంగ్లాదేశ్ నుంచి ఇండియాకి వచ్చేశాడు. నాలుగో నిందితుడైన మండల్ సైతం 11 ఏళ్ల కిందటే బంగ్లాదేశ్ నుంచి బెంగళూరు వచ్చాడు. కూలీ పనులు చేసుకుంటూ జీవించేవాడు. స్నేహితుడి ద్వారా ఖమ్మంలో శ్రీనివాసనగర్‌కు చేరి సెంట్రింగ్ పని చేసేవాడు. అయితే ఈ నలుగురు ఇక్కడి మహిళలను వివాహాలు చేసుకున్నారు. నకిలీ నివాస పత్రాలతో ఆ నలుగురు వ్యక్తులు అధార్‌కార్డులు, ఓటరు కార్డులు పొందారు. ఖమ్మంలోనే సెంట్రింగ్ పనులు చేసుకుంటూ నివసిస్తున్నారు. ఆపరేషన్ స్మైల్ లో భాగంగా పోలీసులు నగర వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. అయితే సెంట్రింగ్ పనులు కోసం పశ్చిమబెంగాల్ నుంచి బాలకార్మికులను తీసుకొచ్చి పనులు చేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలోనే బాలకార్మికుల విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో అక్రమ చొరబాట్ల విషయం వెలుగులోకి వచ్చాయి.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక

మంగళవారం 06-02- 2024

## తన్ని తరిమేసే దాకా చూసుకునేలా ఉన్నారు

### బాల్క సుమన్‌పై అద్దంకి విమర్శలు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి ఫిబ్రవరి 05: మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలై పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ ఫైర్ అయ్యారు.ఇవాళ అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సన్నాసులు పిచ్చి మాటలు మాట్లాడితే ప్రజలు పండబెట్టి తొక్కుతారన్నారు. 4 కోట్ల మంది చెప్పుతో కొట్టినా బుద్దిరాలేదని, చెప్పులతోని కొట్టిన గాని బీఆర్ఎస్ వాళ్ళకి బుద్ధి రాలేదని ఆయన మండిపడ్డారు. రెండు నెలలకే తట్టుకోలేని పరిస్థితి వచ్చింది మీకు అని, ఫ్రస్టేషన్లో ఏది పడితే అది మాట్లాడుతున్నారన్నారు. తన్ని తరిమేసే దాకా చూసుకునేలా ఉన్నారని, ఇలాంటి చిల్లరగాళ్లా.. తెలంగాణను పాలించిందన్నారు. ఈ చిల్లరగాళ్ల మాటలను ప్రజలు పట్టించుకోవద్దని, కేటీఆర్ అండ్ టీం ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఆయన అన్నారు. రెచ్చగొట్టే మాటల ద్వారా అబాసుపాలు చేయాలని చెప్పి చూస్తున్నారని, మీ అవినీతిని మొత్తం బయటికి తీస్తామన్నారు. విద్వేషం విషం చిమ్మే పనులు చేస్తున్నారని%శా% అవి మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన అన్నారు.అనంతరం ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ మాట్లాడుతూ.. 'దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రాలలోని ప్రభుత్వాలని కూలదోసి అనైతికంగా గద్దెనెక్కాలని చూస్తున్నారు. దేశంలో ప్రజా స్వామ్యం గెలుస్తుందని మరొక సారి జార?ండ్ లో ప్రూవ్ అయింది. తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోని అన్ని వర్గాలకు రక్షణ ఉంటది. అందుకే జార?ండ్ ఎమ్మెల్యేలకు హైదరాబాద్ లో రక్షణ కల్పించినం. రేపు 12వ తేదీన బీహార్ లో మరొక సారి ప్రజా స్వామ్యం గెలవబోతుంది. బీహార్ ఎమ్మెల్యేలకు కూడా ఈ నెల11 వరకు హైదరాబాద్ లో రక్షణ కల్పిస్తున్నాం. కేటీఆర్ కొద్ది రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలి పోతుందని అప్రజాస్వామిక మాటలు మాట్లాడుతున్నారు. వారికి ఈ రెండు రాష్ట్రాలు గొడ్డలి పెట్టు. రేవంత్ రెడ్డి పై కేటీఆర్, హరీష్ రావులు పరుష పదజాలంతో మాట్లాడుతున్నారు, బాల్క సుమన్ స్థాయిని మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నాడు. సంస్కారం లేకుండా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారు.' అని ఆయన అన్నారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా జగన్ పాలన

మొదటిపేజీ తరువాయి...



అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని.. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పని చేస్తోందని శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాలు లబ్ది పొందాయన్నారు. పేదరికం 11.25 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గిందన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. శాసన మండలి, శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు చేశాం. మన బడి, నాడు – నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలు తెచ్చాం. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నాం. ఇందు కోసం రూ.4,417 కోట్లు ఖర్చు చేశాం. అమ్మఒడి ద్వారా 83 వేల మంది విద్యార్థులకు మేలు జరుగుతుంది. జగనన్న విద్యా కానుక కోసం ఇప్పటివరకూ రూ.3,367 కోట్లు ఖర్చు చేశాం. డిజిటల్ లెర్నింగ్ లో భాగంగా 8, 9 తరగతుల విద్యార్థులకు 9,52925 ట్యాబ్స్ పంపిణీ చేశాం. వచ్చే ఏడాది జూన్ 1 నుంచి ఒకటో తరగతి నుంచి ఐబీ విధానం ప్రవేశ పెడతాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యా బోధన ఉంటుందని గవర్నర్ తెలిపారు. రాష్ట్రంలో 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్, 1,142 పీహెచ్సీలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేశాం. నాడు – నేడు ద్వారా ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఇప్పటివరకూ 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం. ఇప్పటివరకూ 1.3 కోట్ల గ్రామీణ రోగులకు ఇంటి వద్దే సేవలందిం చాం. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా జగనన్న ఆరోగ్య సురక్షను అమలు చేస్తున్నాం అని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. అలాగే, రైతులు రాష్ట్రానికి వెన్నెముక అని.. రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని.. 53.53 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.33 వేల కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని అన్నారు. రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అక్వా హబ్ ఆఫ్ ఇండియాగా పేరొందిందని గవర్నర్ నజీర్ అన్నారు. 'రూ.50.30 కోట్లతో 35 అక్వా ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. అక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో ఉంది. వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని గవర్నర్ తెలిపారు. 'వైఎస్సార్ అసరా ద్వారా 78.84 లక్షల మంది మహిళలకు రూ.25,571 కోట్లు అందించాం. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 6.4 లక్షల మంది గర్భిణీలు, 28.62 లక్షల మంది పిల్లలకు లబ్ది కలుగుతోంది. వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 66.43 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నాం.' అని చెప్పారు. అలాగే, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని.. ఇప్పటివరకూ 74.01 శాతం పనులు పూర్తైనట్లు చెప్పారు. అవుకు ప్రాజెక్ట్ రెండో టన్నెల్ పూర్తి చేశామని పేర్కొన్నారు. పులిచింతల నిర్వాసితులకు రూ.142 కోట్లు చెల్లించినట్లు వివరించారు. రాష్ట్రంలో ఐటీ, విమానయాన, పర్యాటక రంగంలో వృద్ధి సాధించామని గవర్నర్ తెలిపారు. మరో 30 నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. 'ఐటీ రంగాన్ని ప్రోత్సహించేలా ఐటీ పాలసీ ప్రవేశపెట్టాం. 200 ఎడబ్ల్యూ డేటా సెంటర్ కోసం రూ.14,694 కోట్లు పెట్టుబడి. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేశాం. పర్యాటక రంగం అభివృద్ధికి ప్రత్యేక పాలసీ తెచ్చాం. 7,290 మందికి ఉపాధి కల్పించేలా రూ.3,685 కోట్ల పెట్టుబడితో చర్యలు చేపట్టాం.' అని వివరించారు. విజయవాడలో ప్రపంచంలోనే ఎత్తైన అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ జరిగిందని.. ఇది అభినందనీయమని గవర్నర్ అన్నారు. 18.8 ఎకరాల్లో 206 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రూ.404.35 కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. దీని ఏర్పాటుపై సీఎం జగన్, రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నామని అన్నారు. చివరగా.. బాపూజీ మాటలతో గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## జార్ఖండ్‌లో సంకీర్ణ సర్కార్ విజయం

### బలనిరూపించుకున్న చంపయి సోరెన్ ప్రభుత్వం

జార్ఖండ్ ఫిబ్రవరి5: జార్ఖండ్‌లో చంపయి సోరెన్ ప్రభుత్వం బలనిరూపించుకుంది. బలపరీక్షలో సీఎం చంపయి సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ సర్కార్ విజయం సాధించింది. మొత్తం అసెంబ్లీలో 81 మంది ఎమ్మెల్యేలున్నారు. అందులో 47 మంది చంపయి సోరెన్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. 29 మంది వ్యతిరేకంగా ఓటేశారు. ఈ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత సీఎం చంపయి సోరెన్, మాజీ సీఎం హేమంత్ సోరెన్ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ యత్నించిందని సీఎం చంపయి సోరెన్ అన్నారు. హేమంత్ సోరెన్‌పై తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. తాను హేమంత్ కు పార్ట్–2 అని చంపయి తనను తాను వర్ణయించుకున్నారు.భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మాజీ సీఎం సీఎం హేమంత్ సోరెన్ ఈడీ కస్టడీలో ఉన్నారు. ఆయన బల నిరూపణ పరీక్షలో పాల్గొనేందుకు కోర్టు అనుమతించింది. ఈ క్రమంలోనే తమ కస్టడీలో ఉన్న హేమంత్ సోరెన్ ఈడీ అధికారులు అసెంబ్లీకి తీసుకొచ్చారు. బలపరీక్షలో మాజీ సీఎం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే అసెంబ్లీ ప్రశంగం కూడా చేశారు. జనవరి 31 రాత్రి.. దేశంలో ఓ సీఎం అరెస్టయ్యారని హేమంత్ మండిపడ్డారు. దాని వెనక రాజ్‌భవన్ జోక్యం ఉందని తాను నమ్ముతున్నానని తీవ్ర ఆరోపణలు చేశారు. తనపై ఉన్న ఆరోపణలను ఈడీ నిరూపిస్తే.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. చంపయి సోరెన్ పూర్తి మద్దతు ఉందని స్పష్టం చేశారు. కానీ సీఎం పదవికి రాజీనామా చేసిన తర్వాతే హేమంత్ ను అరెస్ట్ చేశారు.

## శాంటియాగోలో ఆగని కార్చిచ్చు

### 112 మంది మృతి, వందల మంది ఆచూకీ గల్లంతు

శాంటియాగో, ఫిబ్రవరి5: చిలీ దేశంలోని శాంటియాగో ప్రాంతంలో మూడు రోజుల క్రితం సంభవించిన కార్చిచ్చు ఇంకా చల్లారలేదు. ఇప్పటివరకు ఈ కార్చిచ్చులో 112 మంది మరణించారు. కార్చిచ్చు వల్ల వేల మంది గాయపడ్డారు. మంటల్లో వందలాది ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. కార్చిచ్చు వల్ల దాదాపు 1,600 మంది పూర్తిగా నిరాశ్రయులుగా మారారు. ఆ ప్రాంతంలో ఉన్న ప్రఖ్యాత బొటానికల్ గార్డెన్ అగ్నికి ఆహుతి అయింది. బొటానికల్ గార్డెన్‌ని 1931లో స్థాపించారు. నగరం చుట్టూ మంటల వేగంగా వ్యాపిస్తున్నాయి. కార్చిచ్చు వల్ల వియాడెల్ మార్ పట్టణంలో పరిస్థితులు దారుణంగా మారాయి. ఆ ప్రాంతాన్ని మంటలు చుట్టుముట్టాయి. ఆ ప్రాంతం అంతా పొగతో నిండిపోయింది. చాలా మంది ప్రజలు భయంతో తమ నివాసాల్లోనే సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.పెద్ద ఎత్తున చెలరేగుతున్న మంటలు దట్టమైన పొగ నేపథ్యంలో చాలా మంది ఇళ్లల్లోనే చిక్కుకుపోయారు. వియాడెల్ మార్‌లో పరిసర ప్రాంతాల్లో సుమారు 200 మంది ఆచూకీ తప్పిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో దాదాపుగా మూడు మిలియన్ల జనాభా నివాసం ఉంటున్నారు. పర్యాటకంగా ఈ ప్రాంతం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో వేసవిలో నిర్వహించే మ్యూజిక్ ఫెస్టివల్ ప్రపంచంలోనే విశేష ఆదరణ పొందింది.దేశ అధ్యక్షుడు గాబ్రియల్ బోరిక్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రెండు రోజులు సంతాప దినాలను ప్రకటించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దగ్ధమైన ఇళ్లలో సహాయక సిబ్బంది ఇంకా గాలింపు చర్యలు చేపడుతున్నారని చెప్పారు. గాయాలతో అస్పత్రుల్లో చేరినవారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలందరూ రెస్క్యూ టీంలకు సహకరించాలని బోరిక్ విజ్ఞప్తి చేశారు. వియా డెల్ మార్ పట్టణం వల్పరైజో రీజియన్ గవర్నర్ రోడ్రిగో కార్చిచ్చులపై పలు అనుమానం వ్యక్తం చేశారు. ఏవరో కావాలనే కార్చిచ్చుని సృష్టించారని ఆయన తెలిపారు. ఒకేసారి నాలుగు ప్రాంతాల్లో మంటలు చెలరేగడం అనేక అనుమానాలు రేకెత్తిస్తోందన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టామన్నారు. దర్యాప్తులో కార్చిర్చు ఎలా ఏర్పడిందో అసలైన విషయాలు వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ ఘటనపై చిలీ అంతర్గత మంత్రి కరోలినా మట్లాడారు. దేశంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వాతవరణం ప్రతికూలంగా మారడంతో మంటలను అదుపు చేయటం కష్టంగా మారిందన్నారు. వల్పరైసో ప్రాంతంలో అత్యంత ఘోరమైన అగ్నిప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. ప్రజలందరు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. వల్పరైసో ప్రాంతంలో మూడు షెల్టర్ క్యాంపులను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. మంటలు వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో ఆ ప్రాంతాలకు రెస్క్యూ టీమ్‌లు చేరుకోవటం మరింత కష్టంగా మారిందని తోహా చెప్పారు. మంటలను అదుపు చేసేందుకు 19 హెలికాప్టర్లు వినియోగిస్తున్నామన్నారు. మంటలను అదుపు చేసేందుకు 450 మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది పాల్గొంటున్నారని చిలీ అంతర్గత మంత్రి కరోలినా తోహా వెల్లడించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై తొలగుతున్న భ్రమలు

### ఇచ్చిన హామీలు నెరవేర్చలేక చతికిల

### బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కడియం



యాదాద్రి భువనగిరి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: కాంగ్రెస్ ప్రభుత్వంపై భ్రమలు తొలగిపోయాయని, హామీలు అమలు చేయలేక చతికల పడుతున్నారని బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం. ప్రజల తీర్పే శిరోధార్యమని కడియం శ్రీహరి అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ క్యాడర్‌కు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, పార్టీ, ప్రభుత్వానికి సమన్వయం లోపించడం, అన్ లైన్ పథకాల వల్లే ఓడిపోవాల్సి వచ్చిందని రివ్యూలో తెలిసిందన్నారు. అలాగే ఎమ్మెల్యేలకే పూర్తి అధికారం ఇవ్వడంతో క్యాడర్‌ను కొందరు ఎమ్మెల్యేలు పట్టించుకోలేకపోవడం వల్లే ఓడినట్లు చెప్పారు. ఓటమితో కుంగిపోవాల్సిన అవసరం లేదు. ఎన్నికల్లో గెలుపు, ఓటమి సహజం అన్నారు. కేసీఆర్ పథకాలు ప్రజల్లో ఇంకా మెదులుతున్నాయి. కాంగ్రెస్ గ్యారంటీలకు ఆశపడి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. ప్రజల్లో ఉన్న భ్రమలు మెల్లమెల్లగా తొలగిపోతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామీలను ఇచ్చింది. 420 అంటేనే మోసానికి మారుపేరని గుర్తు చేశారు. తెలంగాణ ఆత్మగౌరవం బీఆర్ఎస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, తెలంగాణకు నష్టం జరిగితే బీఆర్ఎస్ చూస్తూ ఊర్కోదన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## హామీలు నెరవేర్చని రేవంత్ అసలు రండ

### తెలంగాణ తెచ్చిన వీరుడు కెసిఆర్

### మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎదురుదాడి

నల్లగొండ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: హామీలు నెరవేర్చని రేవంత్ అసలు రండ అంటూ మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎదురుదాడిచేశారు. తెలంగాణ తెచ్చిన వీరుడు కెసిఆర్ అన్నారు. ఉద్యమ నేత కేసీఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ వచ్చిందని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. 14 ఏళ్లు ఉద్యమాలు చేసి పదవులకు రాజీనామాలు చేసి ఆమరణ దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి వేముల అన్నారు. సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో జరిగిన ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో జరగని అభివృద్ధి పదేళ్లలోనే కేసీఆర్ చేసి చూపించారు.మొన్న జరిగిన ఎన్నికల్లో కేవలం 1.8శాతం ఓట్లు మాత్రమే తేడాతో కాంగ్రెస్ గెలిచిందన్నారు. అసత్య ప్రచారాలతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోకపోవడం వల్ల బీఆర్ఎస్‌కు స్వల్పంగా నష్టం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 50 రోజుల్లోని 14 వేల కోట్ల అప్పులు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు అప్పులు చేశాడో ప్రజలకు వివరించాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేని రండ రేవంత్ రెడ్డి అని అక్షేపించారు. బీఆర్ఎస్ పార్టీని బొంద



పెట్టడం నీ గురువు చంద్రబాబు వల్లనే కాలేదు. రేవంత్ రెడ్డి నిన్ను ప్రజలే బొంద పెట్టే రోజులు ముందున్నాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగే సంసారం కాదన్నారు. ఇది ఎప్పుడు కూలుతుందో వారికే తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము కూల్చాలని చూడటం లేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన కేసీఆర్‌ను రండ అని అంటున్న రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి అమలు చేయలేని రండవి నువ్వే అని విమర్శించారు. రాబోయే ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేసి చూపండి

### కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ ఎంపి వినోద్ సవాల్

కరీంనగర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 05: కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కానీ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని,ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష హోదా వరమని, ప్రతిపక్షంలో ఉంటే ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకుని ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజా సమస్యలపై గళమెత్తే వీలుంటుందని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో జరిగిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వినోద్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.పదేళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ అసత్యాలు ప్రచారం చేసిందని.. ప్రజలను మభ్యపెట్టి మసిపూసి మారెడుకాయ చేసి ఆగం చేసిందన్నారు. 14 ఏళ్ళ సుదీర్ఘ పోరాటం చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. గత 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందిన కూడా కరీంనగర్‌లో ఉంటూ నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉన్నానని వినోద్ కుమార్ గుర్తు చేశారు. బండి సంజయ్ ఎంపీగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కే పరిమితమయ్యాడని.. ఐదేళ్లలో బండి



సంజయ్ కొత్తగా ఐదు నిధులు కూడా తేలేదని.. ఈ ఐదేళ్లలో ఎన్ని ఊర్లు తిరిగాడో బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతోనే బండి సంజయ్ లోకల్.. నాన్ లోకల్ ఫీలింగ్ తెస్తున్నాడని? తాను కూడా కరీంనగర్ గడ్డపైనే పుట్టినవాడనని పేర్కొన్నారు. రాజకీయాల్లో లోకల్.. నాల్ లోకల్ అనేది ఉండదని ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చన్నారు. మరి ప్రధాని నరేంద్రమోదీది గుజరాత్ రాష్ట్రం అయితే ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి ఎందుకు పోటీ చేశారని.. బీజేపీలో సుమారు 50 మంది వేర్వేరు ప్రాంతాల్లో పోటీ చేసిన వారే ఉన్నారని తెలిపారు. రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉండాలి కానీ శత్రువులుగా ఉండొద్దనినారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.